


# అమలుకు నోచుకోని ప్లాస్టిక్ నిషేదం

**అర్బాటాలు, ప్రకటనలకే పరిమితం**
**చిన్న వ్యాపారులే టార్గెట్....**
**పెద్ద గౌడౌన్లలో తనిఖీలు నిల్**

**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జూన్ 17:**
పాలిథిన్ కవర్ల నిషేదం పక్కాగా అమలు చేస్తామని మున్సిపల్ అధికారులు ప్రకటన చేయడం, అనంతరం కొంతకాలం దాడులు నిర్వహించటం, ఆ తర్వాత ఆ విషయం వదిలివేయడం చిలకలూరిపేట మున్సిపాలిటీ పరిధిలో ఏటా జరిగే తంతే. అయితే పర్యావరణ పరిరక్షణ విషయంలో అప్రమత్తంగా వ్యవహరించకపోతే భావి తరాలకు శాపంగా మారే అవకాశం ఉంది.

**పెనుభూతంగా మారుతున్న ప్లాస్టిక్ ...**
రోజురోజుకి ప్లాస్టిక్ పెను భూతం అవుతోంది. ఉదయం లేచిన దగ్గర నుంచి రాత్రి పడుకునే వరకు ప్లాస్టిక్ కూడా ప్రతి ఒక్కరి జీవితంలో ఓ భాగమైపోయింది. పాలు, కూరగాయలు, టిఫిన్, భోజనం ఏది తేవాలి అన్న ప్లాస్టిక్ కవర్లు కావాల్సిందే.. ప్లాస్టిక్ లేనిదే ఏది తెచ్చుకోలేని పరిస్థితి ఏర్పడింది. ప్లాస్టిక్ పై నిషేదం విధించినా.. ఎన్ని చర్యలు చేపట్టినా లాభం లేకుండా పోతోంది. గ్రామాల నుంచి నగరాల వరకు అంతా ప్లాస్టిక్ మయం అయిపోయింది. చెత్తకుండీలు, మురుగుకాల్వల దగ్గర ఎక్కడపడితే అక్కడ వాడిన కవర్లను పారేస్తున్నారు. ప్లాస్టిక్‌ను తగలబెట్టడం వల్ల దాని నుంచి వెలువడే టాక్సిన్ యమ డేంజర్‌గా మారుతోంది. ఆరోగ్యం పై ప్రభావాన్ని చూపుతోంది. వాటిని పశువులు తినడం వల్ల ఆరోగ్య సమస్యలు ఎదురవుతున్నాయి.

**చిన్న వ్యాపారులే టార్గెట్.. పెద్ద గౌడౌన్లలో తనిఖీలు నిల్**
ప్లాస్టిక్ నిషేధంపై గతంలో లెక్కలేనన్నిసార్లు అధికారులు ప్రకటనలు చేసినా క్షేత్రస్థాయిలో ఆ నిర్ణయం బుట్టదాఖలయ్యేది. అధికారులు నామమాత్రం తనిఖీలు చేయడం, అరకొర జరిమానాలు వేసి చేతులు దులుపేసుకోవడం సర్వసాధారణంగా మా రింది. పట్టణంలో ప్లాస్టిక్ వ్యర్థాలు కుప్పలు తెప్పలుగాపేరుకుపోతున్నాయి. పాలిథిన్ కవర్లు తిని జంతువులు చనిపోయిన సందర్భాలు ఉన్నాయి. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు కాలువల్లో ప్లాస్టిక్ వ్యర్థాలు నీటి ప్రవాహానికి అడ్డు తగులుతున్నాయి. దీంతో మురుగునీరు రోడ్డుపై వస్తోంది. ప్లాస్టిక్ వ్యర్థాలతో కాల్వల్లో పేరుకు పోయి ప్రమాదాలకు హేతువుగా మారుతుంది. ప్లాస్టిక్ నిషేదం అనగానే అధికారులు వెంటనే చిన్న వ్యాపారులపై దాడులు నిర్వహించటం గతం నుంచి కొనసాగుతున్న విధానమే. కాని పాలిథిన్ కవర్లు, నిషేదిత ప్లాస్టిక్ వస్తువుల తయారీల గౌడన్లపై అధికారులు ఇంత వరకు కన్నెత్తి చూసిన దాఖలాలు లేవని చిరువ్యాపారులు ఆరోపిస్తున్నారు. రైతుబజార్లు, కూరగాయల దుకాణాలు, కిరణాషాపులు, మాంసంకొట్లు, టిఫిన్ బడ్డీలు, పండ్ల దుకాణాల్లో ఎక్కడ చూసినా పాలిథిన్ కవర్లు, ప్లాస్టిక్ కప్పులు ప్రస్ఫుటంగా కన్పిస్తున్నాయి. పట్టణ పరిధిలో లో ప్రతిరోజు దాదాపు వందల టన్నుల చెత్త ఉత్పత్తి అవుతోంది. అందులో ప్లాస్టిక్ వ్యర్థాలే ఎక్కువశాతం ప్లాస్టిక్ వ్యర్థాలే ఉండటం పరిస్తితి తీవ్రతకు అద్దం పడుతోంది. ఇకనైనా అధికారులు చిత్తశుద్ధితో పాలిథిన్ నిషేదానికి కృషి చేయాల్సిన అవసరం ఉంది.

పెన్ పవర్
గుంటూరు । బాపట్ల । పల్నాడు

# పేదింటి తల్లుల ఆత్మగౌరవం “తల్లికి వందనం”

**సైకో పాలనలో రాష్ట్రం సర్వనాశనం..! - సూపర్ సిక్స్ హామీలన్నీ అమలు చేస్తాం..!**

**తల్లుల ఖాతాలో రూ.10 వేల 91 కోట్ల నగదు జమ - ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి**

**వెల్దుర్తి : జూన్ 17 మంగళవారం (పెన్ పవర్ న్యూస్)**
పేదింటి తల్లుల ఆత్మగౌరవం “తల్లికి వందనం” పథకమని మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం వెల్దుర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల్లో ఇచ్చిన మాటకు కట్టుబడి, బడులు తెరిచే సమయానికి సూపర్ సిక్స్ పథకాల్లో ఒకటైన తల్లికి వందనం పథకం అమలు చేసి, నగదును తల్లుల ఖాతాలలో జమ చేశామని ఆయన చెప్పారు. గత వైసీపీ ప్రభుత్వం కన్నా రెట్టింపు మిన్నగా తల్లికి వందనం పథకాన్ని అమలు చేశామని ధీమా వ్యక్తం చేశారు. జగన్ రెడ్డి పాలనలో 42 లక్షల 61 వేల 965 మంది విద్యార్థులకు అమ్మఒడి కింద రూ. 5 వేల 540 కోట్లు ఖర్చు చేస్తే.. , కూటమి ప్రభుత్వంలో తల్లికి వందనం ద్వారా 67 లక్షల 27 వేల 164 మంది విద్యార్థులకు రూ. 10 వేల 91 కోట్ల నగదు ఖర్చు చేశామని వివరించారు. దాదాపు 25 లక్షల మంది విద్యార్థులకు అధనంగా అందించామని ఆయన చెప్పారు. అలానే ఎన్టీఆర్ భరోసా పింఛన్లు, మత్స్యకారుల అందించే భృతి, అన్నదాత సుఖీభవ వంటి వాటికి గత ప్రభుత్వంతో పొల్చుకుంటే రెట్టింపు నిధులు ఖర్చు చేస్తున్నామని నిధుల లెక్కలను మీడియా వివరించారు. కూటమి ప్రభుత్వం లో అమలు అవుతున్న పథకాలపై వైసీపీ నాయకులకు దమ్ముంటే చర్చకు సిద్ధమా అని జూలకంటి సవాలు విసిరారు.



**తల్లిని గౌరవించలేని మానసిన దౌర్భాగ్యుడు జగన్ ..!**
తల్లి విజయమ్మను గౌరవించలేని మానసిక దౌర్భాగ్యుడు జగన్ .. తల్లికి వందనం పథకాన్ని విమర్శించడం విడ్డూరంగా ఉందని ఎమ్మెల్యే జూలకంటి విమర్శించారు. తల్లి,చెల్లిని పక్కరాష్ట్రాలకు తరిమి, రాజధాని ప్రాంతంలో ఉంటున్న జగన్ .., అమరావతిని వేశ్యా రాజధాని అని వ్యాఖ్యలు చేయించడం తన సైకోయిజానికి నిదర్శనమన్నారు. బులుగు మీడియాను అడ్డంపెట్టుకున్న గాలి పార్టీ.. కూటమి ప్రభుత్వంపై నిత్యం అబద్దాలను వండివారుస్తోందని ఆరోపించారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యా ప్రమాణాలు పెంచేందుకు పాఠ్య పుస్తకాలు, యూనిఫాం, మధ్యాహ్నం భోజనంలో సన్నబియ్యం వంటి అనేక అంశాల్లో ఎక్కడా రాజీపడకుండా విద్యార్థులకు అందజేస్తున్నామని ఆయన వెల్లడించారు. గత ప్రభుత్వం జగన్ రెడ్డి చిక్కిల నుంచి ట్యాబుల వరకు చేసిన స్కాం లు ప్రజలకు తెలుసన్నారు. దోపిడికి కాదేది అనర్హం అన్నట్లు వైసీపీ పాలనలో అరాచకం రాజ్యమేలిందన్నారు. ఇద్దరి బిడ్డలకు అమ్మఒడి ఇస్తానని చెప్పి.. ఒక్కరితో సరిపెట్టుకుని.. నేడు ఇంట్లో ఎంత మంది ఉంటే అంత మందికి తల్లికి వందనం పథకం వర్తింపజేస్తున్న ప్రభుత్వాన్ని విమర్శించడం సరికాదన్నారు.

**కుట్రలు ఎన్ని చేసినా పథకాలు ఆగవు..!**
రాజకీయ కుట్రలు ఎన్ని చేసినా.. ఎన్నికల్లో సూపర్ సిక్స్ పథకాలపై ఇచ్చిన హామీలు ఆగవని ఎమ్మెల్యే జూలకంటి భరోసా ఇచ్చారు. తల్లికి వందనం పథకాన్ని సమర్థవంతంగా అమలు చేసి.., కూటమి ప్రభుత్వం సత్తా ఏంటో వైసీపీకి తెలిసొచ్చేలా చేసిందని ఆయన అన్నారు. రూ.2 వేల మంత్రి లోకేష్ జేబుల్లోకి వెళ్లాయని విమర్శిస్తున్న వైసీపీ వాళ్లకి..,గతంలో అమ్మఒడి పథకంలో కట్ చేసిన రూ.2 వేలు ఎవరి జేబుల్లోకి వెళ్లాయని ప్రశ్నించారు. పాఠశాల అభివృద్ధికి నిధుల కింద నగదును మినహాయించి నగదును పాఠశాల ఖాతాలో జమ చేయడం జరుగుతోందన్నారు. దీపం పథకం కింద మూడు గ్యాస్ సిలెండర్లను ఇప్పటికే అందిస్తున్నామని., అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో కూడా అమలు సిద్దంగా ఉందన్నారు. అలానే మహిళలకు ఉచిత బస్ ప్రమాణం ఆగష్టు 15 నుంచి అమలుకానున్నదని ధీమా వ్యక్తం చేశారు. జల్ జీవన్ మిషన్ ద్వారా ప్రతిఇంటికి శుద్ధ జలాల పంపిణీ కార్యక్రమం నిరంతరం ప్రక్రియ అని ఆయన వివరించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నేతృత్వంలో ఏపీలో అభివృద్ధి, సంక్షేమం పరుగులు పెడుతోందని భరోసా ఇచ్చారు. ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తల్లుల సంతోషంతో
# జగన్‌కు నిద్ర కరువైంది

**చంద్రబాబు ప్రతిహామీ నిజాయితీగా అమలుచేస్తాడని జగన్ ఊహించలేదు: ప్రత్తిపాటి.**
**లోకేశ్ ఛాలెంజ్ పై నోరుమెదపని జగన్,**
**వైసీపీనేతలకు తల్లికి వందనంపై మాట్లాడే హక్కులేదు : ప్రత్తిపాటి.**
**2019-24లో అమ్మలకు రూ.26వేల కోట్లు ఎగనామం పెట్టింది జగన్ కాదా?**
**మాట ప్రకారం ఐదేళ్లలో రూ.50వేలకోట్లు ఇవ్వాల్సిన జగన్..**
**23వేలకోట్లే ఇచ్చి చేతులు దులుపుకున్నాడు : ప్రత్తిపాటి**



**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జూన్ 17:**
చిలకలూరిపేట: తల్లికి వందనం అమలుతో జగన్ కు కంటిమీద కునుకు కరువైంది. తన ఊహాకు అందని విధంగా చంద్రబాబు ప్రతి హామీని పక్కాప్రణాళికతో, నిజాయితీతో అమలుచేస్తుండటం జగన్ కు మింగుడుపడటం లేదు. ఆ అక్కసుతోనే తన నీలిమీడియా, వైసీపీనేతలతో కూటమిప్రభుత్వంపై, మంత్రి లోకేశ్ పై విషప్రచారం చేస్తూ, ప్రజల్ని నమ్మించే ప్రయత్నం చేస్తున్నాడు. తల్లులు సంతోషాన్ని, విద్యార్థుల జీవితాలు బాగుపడటాన్ని జీర్ణించుకోలేని భిన్న మనస్తత్వం జగన్ ది. తన విపరీత... వింత మనస్తత్వం తనకే ప్రమాదకరమని జగన్ గ్రహిస్తే మంచిది.


**ఇస్తానన్నది ఎంత.. ఇచ్చింది ఎంత జగన్?**
ఎన్నికలకు ముందు చదువుకునే ప్రతి విద్యార్థికి ఏటా రూ.15వేలు ఇస్తానని చెప్పిన జగన్, అధికారంలోకి వచ్చాక పిల్లలకు కాదు తల్లులకే అమ్మఒడి అనిచెప్పి మాటమార్చింది నిజం కాదా? తాను, తన భార్య భారతిరెడ్డి ఇచ్చిన హామీ ప్రకారం 2019-24 మధ్య ఏటా రూ.10వేలకోట్ల చొప్పున 50వేలకోట్లు జగన్ విద్యార్థులకు ఇవ్వాలి. కానీ తల్లులకు ఇచ్చే నెపంతో కేవలం 23,877కోట్లు మాత్రమే చెల్లించి, రూ.26వేలకోట్లు ఎగ్గొట్టాడు. సొమ్ములో కోత పెట్టడంతో పాటు, తలాతోక లేని నిబంధనలతో నిజమైన అర్హులకు కూడా అన్యాయం చేశాడు. తన హాయాంలో జగన్ 42లక్షల మంది విద్యార్థులకు అమ్మఒడి ఇస్తే, నేడు కూటమి ప్రభుత్వం 67.27లక్షలకు ఇవ్వడం చరిత్రలో నిలిచిపోతుంది.

**లోకేశ్ ఛాలెంజ్ పై నోరుమెదపని వారికి తల్లికి వందనంపై మాట్లాడే హక్కులేదు**
తమలాగే అందరూ అవినీతి చేస్తారు..అప్పనంగా ప్రజలసొమ్ము దిగమింగుతారన్న భ్రమల్లో జగన్, ఆయన పార్టీ నేతలున్నారు. తల్లికి వందనం నిధులు లోకేశ్ జేబులోకి వెళుతున్నాయంటూ నిరాధార ఆరోపణలతో బురదజల్లే ప్రయత్నం చేశారు. “జగన్ హాయాంలో కూడా 15వేలకు బదులు రూ.13వేలే ఇచ్చారు... మిగిలింది ఆయన తన జేబులో వేసుకున్నాడా.. చెప్పండి” అని లోకేశ్ పశ్నిస్తే వైసీపీనేతలు స్పందించలేదు.తల్లిదండ్రులు లేని పిల్లలకు సంరక్షకుల ఖాతాల్లో నిధులు జమచేయడం, వారుకూడా లేని వారికి ప్రభుత్వాధికారుల ఖాతాల్లో వేసి, విద్యార్థులకు నిధులు అందిస్తుంటే, జగన్ కు కనిపించడం లేదా? కొత్తబిచ్చగాడు పొద్దు ఎరుగడన్నట్లు వినూత్నంగా విద్యార్థులకు మేలుచేస్తున్న చంద్రబాబుప్రభుత్వ పనితీరు జగన్ కు మింగుడుపడటం లేదు. అందుకే తన నీలిమీడియాలో విషప్రచారం చేయిస్తూ ప్రజల్లో ఆందోళనలు రేకెత్తిస్తున్నాడు. తన తల్లిని గౌరవించని జగన్..తల్లికి వందనంపై విమర్శలు చేయడం సిగ్గుచేటు. విద్యార్థులు తినే చిక్కీలు, కందిపప్పు, కోడిగుడ్ల సరఫరాలో కూడా కమీషన్లు మింగేసిన అవినీతిపరులు జగన్... వైసీపీనేతలు. అని ప్రత్తిపాటి ఒక ప్రకటనలో తెలిపారు.

## నియోజకవర్గాల పునర్విభజనకు
# లైన్ క్లియర్.!

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, మచిలీపట్నం, జూన్,18:**
ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్థానాలు 175 నుంచి 225కు.. తెలంగాణ శాసనసభ స్థానాలు 119 నుంచి 134కు పెంపునకు మార్గం సుగమమైంది. దేశంలో జన గణన చేపట్టడానికి అనుమతిస్తూ సోమవారం కేంద్రం గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసింది. జన గణన వచ్చే ఏడాది పూర్తి కానుంది. కొత్త జనాభా లెక్కల ఆధారంగా దేశ వ్యాప్తంగా లోక్‌సభ స్థానాలు.. శాసనసభ స్థానాల పునర్విభజన ప్రక్రియను ఎన్నికల సంఘం చేపట్టనుంది. ఇందులో భాగంగానే ఆంధ్రప్రదేశ్, తెలంగాణలలో శాసనసభ స్థానాలను పెంచుతూ నియోజకవర్గాల పునర్విభజన చేపట్టనుంది. రాష్ట్ర విభజన జరిగిన 11 ఏళ్ల తర్వాత రెండు రాష్ట్రాల శాసన సభల్లో స్థానాల పెంపునకు లైన్ క్లియర్ కావడం గమనార్హం. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని విభజిస్తూ 2014, మార్చి 1న ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం-2014ను కేంద్రం జారీ చేసింది. దీంతో 2014, జూన్ 2న తెలంగాణ కొత్త రాష్ట్రంగా ఆవిర్భవించింది. రాజ్యాంగంలోని 170వ అధికరణలోని సెక్షన్-15 ప్రకారం శాసనసభ స్థానాలను ఆంధ్రప్రదేశ్‌లో 175 నుంచి 225కు, తెలంగాణలో 119 నుంచి 134కు పెంచుతూ నియోజకవర్గాల పునర్విభజన చేపట్టాలని విభజన చట్టం-2014లో సెక్షన్-26(1) ద్వారా ఎన్నికల సంఘానికి కేంద్రం నిర్దేశించింది. విభజన చట్టం ప్రకారం 2019 నాటికే రెండు రాష్ట్రాల్లో శాసనసభ స్థానాలను పెంచుతూ నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియను ఎన్నికల సంఘం, కేంద్రం పూర్తి చేస్తాయని రాజకీయపార్టీలు ఆశిస్తూ వచ్చాయి. కానీ.. ఆ ఆశలు అడియాసలయ్యాయి.

**జన గణనతో ముడిపెట్టిన కేంద్రం**
జమ్మూ కశ్మీర్‌లో శాసనసభ స్థానాల పునర్విభజనకు 2022, మే 5న కమిషన్‌ను ఏర్పాటుచేస్తూ కేంద్రం గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ నేపథ్యంలో విభజన చట్టం ప్రకారం ఆంధ్రప్రదేశ్, తెలంగాణల్లోనూ శాసనసభ స్థానాలను పెంచేలా కేంద్ర ప్రభుత్వం, ఎన్నికల సంఘాన్ని ఆదేశించాలని కోరుతూ సుప్రీం కోర్టులో కె.పురుషోత్తం రెడ్డి రిట్ పిటిషన్ దాఖలు చేశారు. జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ కోటీశ్వర్ సింగ్ నేతృత్వంలోని సుప్రీంకోర్టు ద్విసభ్య ధర్మాసనం ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణలలో శాసనసభ స్థానాలను పెంచుతూ నియోజకవర్గాల పునర్విభజన చేపట్టడంపై కేంద్రం అభిప్రాయాన్ని సుప్రీం కోర్టు కోరింది. దేశంలో జన గణన ప్రక్రియ 2026లో పూర్తవుతుందని.. ఆ తర్వాతే విభజన చట్టంలో సెక్షన్-26(1) ప్రకారం ఆంధ్రప్రదేశ్, తెలంగాణల్లో శాసనసభ స్థానాల పెంపునకు నియోజకవర్గాల పునర్విభజన చేపడతామని స్పష్టం చేస్తూ అడిషనల్ సొలిసిటర్ జనరల్ కేఎం నటరాజ్ సుప్రీంకోర్టుకు స్పష్టం చేశారు. ఈ పిటిషన్‌పై తీర్పును ఏప్రిల్ 30న సుప్రీం కోర్టు ద్విసభ్య ధర్మాసనం రిజర్వు చేసింది.



**ప్రజల సౌకర్యం.. పాలన సౌలభ్యమే ప్రాతిపదికగా:**
జన గణన ఆధారంగానే నియోజకవర్గాల పునర్విభజన చేపట్టాలన్న అంశం ఏపీ విభజన చట్టంలో ఎక్కడా లేదు. ప్రజల సౌకర్యం, పాలన సౌలభ్యం, భౌగోళికంగా సమస్యలు తలెత్తకుండా శాసనసభ స్థానాలను పెంచుతూ నియోజకవర్గాల పునర్విభజన చేపట్టాలని మాత్రమే ఎన్నికల సంఘానికి విభజన చట్టం నిర్దేశించింది. కానీ.. కేంద్రం జన గణనతో ఆంధ్రప్రదేశ్, తెలంగాణల్లో శాసనసభ స్థానాల పునర్విభజనను ముడిపెట్టడం గమనార్హం. వాస్తవానికి జన గణన 2020లో ప్రారంభమై 2021 నాటికి పూర్తి కావాలి. కానీ.. 2020 ఫిబ్రవరి నుంచి 2022 వరకూ కరోనా మహమ్మారి మూడు విడతలుగా దేశ వ్యాప్తంగా ప్రబలింది. దీంతో జన గణనను అప్పట్లో కేంద్రం వాయిదా వేసింది. అంతలోనే 2024 సార్వత్రిక ఎన్నికలు ముంచుకు రావడంతో ఆ అంశం మరుగున పడింది.

# సోలార్ విద్యుత్ వినియోగం మరింత పెరగాలి

**పీఎం సూర్య ఘర్ సద్వినియోగం చేసుకోవాలి.**

**అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ పిలుపు..!**

**డివిజనులో 100వ సూర్య ఘర్ ఎమ్మెల్యే స్వగృహం.**



**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, మచిలీపట్నం, జూన్, 18:**

సోలార్ విద్యుత్ వినియోగం మరింత పెరగాలని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ పిలుపునిచ్చారు. మంగళవారం అవనిగడ్డలోని ఎమ్మెల్యే కార్యాలయంలో పీఎం సూర్య ఘర్ కరపత్రాన్ని విద్యుత్ శాఖ అధికారులు ఆవిష్కరింప చేశారు. సబ్ డివిజన్ పరిధిలో వంద ఇళ్లకు సోలార్ విద్యుత్ లక్ష్యం సాధించిన సందర్భంగా ఎమ్మెల్యే చేతులమీదుగా కేక్ కట్ చేయించి పంచిపెట్టారు. ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వం సోలార్ విద్యుత్ వినియోగం పెంచేందుకు అందిస్తున్న సబ్సిడీ సద్వినియోగం చేసుకుని ప్రజలు తక్కువ ఖర్చుతో విద్యుత్ పొందాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం ఇస్తున్న సబ్సిడీ గురించి గ్రామాల్లో ప్రతి ఒక్కరికీ తెలిసేలా ప్రచారం చేయాలని సూచించారు. విద్యుత్ శాఖ డీఈ ఎన్.సుబ్రహ్మణ్యేశ్వరరావు మాట్లాడుతూ సబ్ డివిజన్ పరిధిలో వందవ సూర్య ఘర్ ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ స్వగృహం కావటం విశేషం అన్నారు. ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ తమ స్వగృహానికి సోలార్ విద్యుత్ ఏర్పాటు చేయటం ద్వారా నియోజకవర్గంలో పీఎం సూర్య ఘర్ వినియోగదారుల సంఖ్య మరింతగా పెరిగేందుకు స్ఫూర్తిని ఇచ్చారని తెలిపారు. కార్యక్రమంలో ఏఈ ఎస్.వీ.వీ సత్యనారాయణ, విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ లక్ష్యం.

**కెయూ ఉపకులపతి ఆచార్య కె. రాంజీ.**




**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, మచిలీపట్నం, జూన్, 18:**

కెయూ లో యోగాంధ్రా ర్యాలీ కృష్ణా విశ్వవిద్యాలయం: రాష్ట్ర ప్రభుత్వం విద్యా, ఆరోగ్యం పై అధిక నిధులు ఖర్చుపెడుతోందని కృష్ణా విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కె రాంజీ పేర్కొన్నారు. యోగాంధ్రా మాసోత్సవాలు లలో భాగంగా మంగళవారం విశ్వవిద్యాలయం లో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం లో నూరు శాతం అక్షరాస్యత, ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ సాధనకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని చెప్పారు. 140 కి పైగా దేశాలు యోగా ను ఆచరిస్తున్నాయన్నారు. రెక్టర్ ఆచార్య ఎంవి బసవేశ్వరరావు మాట్లాడుతూ ప్రాచీన యోగ కు అత్యంత ప్రాధాన్యత నిచ్చేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషిచేస్తుండటం ఆహ్వానించదగ్గ పరిణామం అన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య ఎన్ ఉష మాట్లాడుతూ యోగా ను సందర్భానుసారం కాకుండా నిరంతరం పాటించాలన్నారు. తొలుత ఎన్ ఎస్ ఎస్ విభాగం సమన్వయకర్త డాక్టర్. ఎం శ్రావణి యోగా ప్రతిజ్ఞ చేయించారు. ఈ ర్యాలీ లో ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాంబాబు, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రామ్ అధికారులు డా. శేషారెడ్డి డా. కవిత డా. స్వరూప, డా. రవి, పిడి పి. గోపి, పలువురు ఆచార్యులు సహాయ ఆచార్యులు విద్యార్థులు పాల్గొన్నారు.

# భట్టిప్రోలు విశ్వశాంతి స్కూల్ పూర్వ విద్యార్థినికి ఐఐటీ సీటు!

**భట్టిప్రోలు,పెన్ పవర్ జూన్17:**




భట్టిప్రోలు విశ్వశాంతి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ పూర్వ విద్యార్థిని వాకా నేహాశ్రీ అత్యంత ప్రతిష్టాత్మకమైన ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటీ) ఖరగ్‌పూర్‌లో సీటు సాధించి గర్వకారణంగా నిలిచారని కరస్పండెంట్ ఎమ్ పి వెంకటరావు తెలిపారు. అయన మాట్లాడుతూ వాకా నేహాశ్రీ,వాకా సతీష్-పద్మిని ప్రియ ల కుమార్తె. ఆమె మా పాఠశాలలో 2010 నుండి 2023 వరకు చదువుకున్నారన్నారు.

**పాఠశాల విద్య:** 2010-2023 2017-18 లో నవోదయ సీటు వచ్చిన దానిని కాదనుకుని మా పాఠశాలలోనే 10వ తరగతి వరకు చదువు పూర్తి చేసుకుందన్నారు. పదవ తరగతి మార్కులు 593 స్టేట్ 3వ ర్యాంక్ ఇంటర్మీడియట్ మార్కులు:989 స్టేట్ 4 వ ర్యాంక్. జెయియి అడ్వాన్స్‌డ్ ర్యాంకు:4191 ఐఐటీ ఖరగ్‌పూర్లో ఎంచుకున్న బ్రాంచ్: మెకానికల్ ఇంజినీరింగ్ అనితెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఫణి పార్థ సారధి మాట్లాడుతూ,వాకా నేహాశ్రీ సాధించిన ఈ ఘన విజయం మా పాఠశాలకు,మా విద్యార్థులకు గర్వకారణం.ఆమె కష్టపడే తత్వం, పట్టుదల ఈ విజయాన్ని సాధించడానికి దోహదపడ్డాయి.ఆమె భవిష్యత్తుకు మా శుభాకాంక్షలు."అని తెలిపారు. వాకా నేహాశ్రీ విజయం ఇతర విద్యార్థులకు కూడా స్ఫూర్తినిస్తుందని ఆశిస్తున్నామన్నారు.

# చీరాలలో చేనేత వస్త్రాలైన కుప్పడం చీరలకు జాతీయ అవార్డు రావడం బాపట్ల జిల్లాకే గర్వకారణం - ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ

**పెన్ పవర్ బ్యూరో బాపట్ల జూన్ 17:**

చీరాలలో చేనేత వస్త్రాలైన కుప్పడం చీరల ఉత్పత్తులు, అమ్మకాలు, చేనేత కార్మికుల జీవన స్థితిగతులపై కేంద్ర బృందానికి కలెక్టర్ నివేదిక అందజేశారు. పూర్తిస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించిన కేంద్ర ప్రభుత్వం చీరాల కుప్పడం చీరలకు ఒకే జిల్లా ఒకే ఉత్పత్తి (ఒడిఒపి)కింద గుర్తింపునిస్తూ జాతీయస్థాయి అవార్డును ప్రకటించింది. జాతీయస్థాయి అవార్డును జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి జులై నెల 14వ తేదీన అవార్డును అందుకోనున్న సంధర్భంగా బాపట్ల జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి కి, చీరాల నియోజకవర్గ శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య కి శుభాకాంక్షలు తెలియ జేసిన బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ ఈ సంధర్భంగా ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ మాట్లాడుతూ చీరాల కుప్పడం పట్టు చీరలకు జాతీయ అవార్డు లభించనుంది. ఒకే జిల్లా ఒకే ఉత్పత్తి (ఒడిఒపి)కింద కుప్పడం పట్టు చీరలకు జాతీయ అవార్డును ప్రకటిస్తూ కేంద్ర ప్రభుత్వం అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది. జులై నెల 14వ తేదీన న్యూ ఢిల్లీలోని ప్రగతి మైదానం భారత్ మండపంలో జాతీయ అవార్డుల ప్రదానోత్సవం జరుగునుందని ఆ ఉత్తర్వులలో పేర్కొంది. చీరాల కుప్పడం పట్టు చీరకు ప్రకటించిన జాతీయ అవార్డును బాపట్ల జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి న్యూ ఢిల్లీలో అందుకోనున్నారు. సంప్రదాయ మగ్గాలపై నేతన్నలు నేసిన చీరాల కుప్పడం చీరలకు మార్కెట్ లో ఇప్పటికే కొంత



డిమాండ్ ఉంది. కేంద్ర ప్రభుత్వం తాజాగా జాతీయ అవార్డు ప్రకటించడంతో మరింత ప్రాచుర్యం పొందనుంది. దీంతో చేనేతల కష్టం ఇక ఫలించనుంది. జాతీయ మార్కెట్ లోనూ కుప్పడం చీరలు ప్రత్యేకతను సంతరించుకోనుంది. కేంద్ర ప్రభుత్వం ప్రకటనతో చీరాల కుప్పడంకు జాతీయస్థాయిలో ప్రత్యేక గుర్తింపు లభించింది. చేనేత వృత్తినే నమ్ముకుని వందలాది చేనేత కుటుంబాలు బాపట్ల జిల్లా చీరాల పేరాలలో కొన్నేళ్లుగా జీవనం సాగిస్తున్నాయి. సంప్రదాయ మగ్గాలపై చేనేత కార్మికులు కష్టపడి నేసిన కుప్పడం చీరలకు ఒకప్పుడు ఎంతో డిమాండ్ ఉండేది. యంత్రాల జొరబాటుతో కుప్పడం చీరల ఉత్పత్తి సన్నగిల్లిందని కార్మికులు ఆందోళన చెందుతున్న సమయంలో కేంద్ర ప్రభుత్వం ప్రకటనతో చేనేతల ఆశలు పునర్జీవం పోసుకున్నాయి. అలనాటి స్వాతంత్ర ఉద్యమంలో మహాత్మా గాంధీజీ ఇచ్చిన పిలుపు అందుకున్న చీరాల పేరాల చేనేత కార్మికులు విదేశీ వస్త్రాలను వ్యతిరేకించడంలో ప్రధానపాత్ర పోషించారు. నేత వస్త్రాల ఉత్పత్తులకు చీరాల క్షీరపురిగా మారిందనడంలో ఎలాంటి సందేహం లేదు. ఏడాది జనవరి 9వ తేదీన కేంద్ర బృందం సభ్యులు ఇష్ దీప్, డాక్టర్ దివ్యడింగ్రా క్షేత్రస్థాయి పరిశీలనపై బాపట్ల చీరాలలో పర్యటించారు. కలెక్టరేట్ లో ఏర్పాటుచేసిన కుప్పడం చీరల ప్రదర్శనను కేంద్ర బృందం సభ్యులు, జిల్లా కలెక్టర్ కలిసి పరిశీలించారు.ఆ సమయంలోనే చీరాలలో చేనేత వస్త్రాలైన కుప్పడం చీరల ఉత్పత్తులు, అమ్మకాలు, చేనేత కార్మికుల జీవన స్థితిగతులపై కేంద్ర బృందానికి కలెక్టర్ నివేదిక అందజేశారు. పూర్తిస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించిన కేంద్ర ప్రభుత్వం చీరాల కుప్పడం చీరలకు ఒకే జిల్లా ఒకే ఉత్పత్తి (ఒడిఒపి)కింద గుర్తింపునిస్తూ జాతీయస్థాయి అవార్డును ప్రకటించిందని అన్నారు.

# వాణిజ్య పన్నుల శాఖ కమిషనర్ జిల్లా అధికారులతో సమావేశం

## ప్రైవేటు పాఠశాల ఉద్యోగుల నుండి వృత్తి పన్ను వసూలు



**స్టాఫ్ రిపోర్టర్,పెన్ పవర్,మచిలీపట్నం, జూన్,18**

జిల్లాలో అన్ని ప్రభుత్వ కార్యాలయాలు ప్రైవేటు యాజమాన్య కార్యాలయాలు విద్యాసంస్థల్లో తప్పనిసరిగా వస్తు సేవలు నన్ను (జీఎస్టీ) వృత్తి పన్ను కచ్చితంగా వసూలు జరిగేలా తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉదయం జిల్లా కలెక్టర్ నగరంలోని వారి చాంబర్లో జిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్ రావు, సంయుక్త కలెక్టర్ గీతాంజలి శర్మ, వాణిజ్య పన్నుల శాఖ సంయుక్త కమిషనర్ ఐ.హేమతో కలిసి జిల్లా అధికారులతో వస్తు సేవల పన్ను, వృత్తి పన్ను వసూలు పై సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వాణిజ్య శాఖ వసూలు చేసే రెవెన్యూ ద్వారానే పౌరులకు సంక్షేమ అభివృద్ధి పథకాలు అమలవడంతోపాటు ఉద్యోగులకు ప్రతినెలా జీతం వస్తుందన్నారు. ప్రభుత్వానికి చెల్లించవలసిన పన్నులు సరిగా వసూలు కాక రావాల్సిన ఆదాయం తగ్గిపోతోందని, అధికారులు అందరూ కలిసికట్టుగా పనిచేసి వస్తు సేవల పన్ను, వృత్తి పన్ను సక్రమంగా వసూలు చేసి ప్రభుత్వ ఆదాయాన్ని పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కూడా అత్యంత ప్రాధాన్యత నిచ్చి తరచూ వాణిజ్య పనుల శాఖ అధికారులతో పన్నుల వసూలు పటిష్టంగా అమలు జరిగేలా సమీక్షిస్తున్నారన్నారు. వస్తు సేవల పన్ను( జీఎస్టీ )ఎగవేతదారుల జాబితాను వాణిజ్య పనుల శాఖ అధికారులు అందిస్తారని, ఆ జాబితా మేరకు జిల్లా వ్యాప్తంగా తహసీల్దారులు వారి పరిధిలో రెవెన్యూ వసూలు చట్టం(రెవెన్యూ రికవరీ ఆర్ యాక్ట్) ప్రకారం వసూలు చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే అన్ని బ్యాంకులకు పన్ను ఎగవేతదారుల జాబితాను అందిస్తామని వారు కూడా వారి బ్యాంకు ఖాతాలను ఫ్రీజ్ చేసి పన్ను బకాయిలను వసూలు చేసేందుకు అన్ని విధాల సహకరించాలన్నారు. జిల్లా బ్యాంకర్ల సంప్రదింపుల సమితి సమావేశంలో కూడా ఈ విషయం చర్చకు తీసుకురావలన్నారు. జిల్లాలో 177 ప్రభుత్వ శాఖలు ఉండగా కేవలం 84 శాఖలు మాత్రమే జివిస్టి టిడిఎస్ ఫైలింగ్ జరుగుతుందని మిగిలిన 93 శాఖల్లో కూడా టిడిఎఫ్ ఫైలింగ్ జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. అన్ని ప్రైవేటు విద్యాసంస్థల పరిధిలో పనిచేస్తున్న ఉద్యోగుల నుండి కూడా ప్రతి నెల వృత్తి పన్ను వసూలు అయ్యేలా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. అన్ని పరిశ్రమల యూనిట్లలో పనిచేసే ఉద్యోగుల వివరాలను జిఎం డిఐసి వాణిజ్య పన్నుల శాఖకు పంపాలన్నారు. తద్వారా ఆ ఉద్యోగులందరి నుండి వృత్తి పన్ను వసూలు అయ్యేందుకు కృషి చేయాలన్నారు. అన్ని మున్సిపాలిటీల పరిధిలో క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న సిబ్బంది నుండి కూడా వృత్తి పన్ను వసూలు చేయాలన్నారు. వాణిజ్య పన్నుల శాఖ అధికారులకు క్షేత్రస్థాయిలో అన్ని విధాల చేయూతనందించి సంబంధిత పన్నులు సక్రమంగా వసూలు అయ్యేలా అధికారులందరూ చొరవ చూపాలన్నారు. ఇసుక, చిప్స్ వంటి గనులు భూగర్భ వనరులను అక్రమంగా రవాణా కాకుండా నిరోధించాలని తప్పనిసరిగా వాటిపై జివిస్టి వసూలు అయ్యేలా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఇనుము, సిమెంటు సరఫరా చేసే కాంట్రాక్టర్ల నుండి తప్పనిసరిగా జివిస్టి వసూలు అయ్యేలా సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఎంపీడీవోలు జిల్లా పరిషత్ సీఈవో నిరంతరము కాంట్రాక్టర్లకు చెల్లింపులు చేస్తున్నారని, వారు టీడీఎస్ తగ్గింపులు చేస్తున్నారా లేదా ఇకపై తప్పనిసరిగా పర్యవేక్షించాలన్నారు. చాలామంది పంచాయతీ కార్యదర్శులు టిడిఎస్ తగ్గించుకోకుండా చెల్లింపులు చేస్తున్నారన్నారు. ఇకపై ప్రతి పంచాయతీ కార్యదర్శి ఇకపై ప్రతినెల 10వ తేదీ లోగా జివిస్టి టిడిఎస్ ఫైలింగ్ తప్పనిసరిగా చేయాలన్నారు. ఇందుకోసం వాణిజ్య పనుల శాఖ అధికారులు పంచాయతీ కార్యదర్శులకు ప్రత్యేకంగా శిక్షణ తరగతులు నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో ఏసిటీవో వెంకటేశ్వరరావు, జడ్పీ సీఈవో కన్నమనాయుడు, పంచాయతీ రాజ్ ఎస్.ఈ.రమణ రావు, డి టి ఓ జి.మనీషా, గృహ నిర్మాణ సంస్థ జిల్లా అధికారి ఎస్. వెంకట్రావు, ఎల్డీఎం సి.రవీంద్ర రెడ్డి, జిల్లా రిజిస్ట్రారు ఎంఎస్ గోపాలకృష్ణమూర్తి, ఆర్డీవో కే స్వాతి, ఆర్డబ్ల్యూఎస్. ఆర్ అండ్ బి ఈ ఈలు నటరాజు,లోకేష్, ఆర్ ఐ ఓ సాల్మన్ రాజు, మచిలీపట్నం మునిసిపల్ సహాయ కమిషనర్ గోపాలరావు, డిసిహెచ్ఎస్. డాక్టర్ ఏవి శేషు కుమార్ తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# గత ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాల ఫలితాలే ఈ బలవన్మరణాలు - తెదేపా నేతలు

**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జూన్ 17:**

నాదెండ్ల : మండలంలోని నాదెండ్ల గ్రామం మరియు తుబాదు గ్రామంలో ఇరువురు రైతులు సోమవారం బలవన్మరణానికి పాల్పడటానికి కారణం గత వైకాపా ప్రభుత్వం పాలించిన 5 సంవత్సరాలలో , వారు అవలంబించిన రైతు వ్యతిరేక విధానాలే కారణం అని తెలుగుదేశం పార్టీ నేతలు ఆరోపించారు. మాజీ మంత్రి విడదల రజిని మరియు వైకాపా నేతలు ఇటీవల కొద్ది కాలం నుండి శవ రాజకీయాలు మొదలు పెట్టారని, గత 5,6 సంవత్సరాలుగా వ్యవసాయం చేస్తూ, నష్టాల పాలై అప్పుల ఊబిలోకి కూరుకుపోయి, తప్పని పరిస్థితులలో ఆత్మహత్యకు పాల్పడిన రైతులకు ఏ విధంగా సాయం అందించి ఆదుకోవాలి అనే స్పృహ కోల్పోయి, కేవలం పబ్లిసిటీ స్టంట్ లో భాగంగా ఎవరూ చనిపోయిన రైతులను పరామర్శించలేదు, ఆదుకోలేదు అని అవాకులు, చవాకులు పెడుతుందని వారు తెలిపారు. ఇరువురు రైతుల ఆత్మహత్యల పట్ల మాజీ మంత్రి వర్యులు, స్థానిక శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తన సానుభూతిని వారి కుటుంబ సభ్యులకు ఫోన్ ద్వారా తెలియజేసారని, పార్టీ నేతలను తక్షణమే వెళ్లి మృతుల కుటుంబాలకు ప్రభుత్వం ద్వారా అందాల్సిన సాయాన్ని వెంటనే అందించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించడం జరిగిందని, వారి ఆదేశాల మేరకు మృతుల కుటుంబ సభ్యులను పార్టీ నేతలు కలిసి వారి కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియజేయడం, ప్రభుత్వం ద్వారా అందాల్సిన సాయాన్ని వెంటనే అందించేలా చర్యలు తీసుకోవడం జరిగిందని వారు తెలిపారు. చనిపోయిన కుటుంబాల వద్దకు వెళ్లి తీసుకోవలసిన చర్యలపై అధికారులతో కూడా ప్రత్తిపాటి పుల్లారావు మాట్లాడటం జరిగిందని, ప్రమాద భీమా ద్వారా 7.50 లక్షల సాయం ఒక్కో కుటుంబానికి అందించే విధంగా వారు విశాఖపట్నం నుండి వారు చర్యలు



తీసుకుంటుంటే , దెయ్యాలు వేదాలు వల్లించినట్లు, శవాల దగ్గర కూడా రైతులను ఎవరూ ఆదుకునేవారు లేరని రజిని డ్రామాలు వేయడం దురదృష్టకరమని నేతలు తెలిపారు. గత ప్రభుత్వంలో రైతులకు విత్తనాలను సకాలంలో అందించే విషయం నుండి ఇన్ పుట్ సబ్సిడీ అందించే విషయం వరకూ అన్ని విధాలుగా వైఫల్యం చెందారని, నాటి ప్రభుత్వ పాపాల ఫలితంగా అప్పుల పాలైన రైతులు తప్పని పరిస్థితుల్లో ఇప్పుడు బలవన్మరణానికి పాల్పడితే, మరణాలను కూడా రాజకీయం చేయాలి అని మాజీ మంత్రి అనుకోవడం కంటే దారుణం మరొకటి లేదని వారు తెలిపారు. ఇప్పటికైనా మాజీ మంత్రి తన డ్రామాలకు తెరదించాలని నేతలు హితవు పలికారు.ఆత్మహత్యలకు పాల్పడిన రైతుల కుటుంబాలకు తెలుగుదేశం ప్రభుత్వం, స్థానిక శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు పూర్తి అండగా నిలబడి వారిని ఆదుకుంటారని నేతలుపునరుద్ఘాటించారు. సమావేశంలో నియోజకవర్గ పార్టీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, షేక్ కరిముల్లా,నాదెండ్ల మండల పార్టీ అధ్యక్షులు బండారుపల్లి సత్యనారాయణ, పేట మండల అధ్యక్షులు జవ్వాజి మదన్ మోహన్, ఎడ్లపాడు మండల అధ్యక్షులు కామినేని సాయిబాబు, పట్టణ పార్టీ అధ్యక్షులు పఠాన్ సమద్ ఖాన్, పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి,రైతు నాయకులు అంబటి సాంబాబు, దగ్గుమల్లి సాంబశివ రావు,మురకొండ మల్లి బాబు, పిల్లి కోటి తదితరులు ఉన్నారు.

# ఆరోగ్యాంధ్రే కూటమి ప్రభుత్వ లక్ష్యం ..!

**లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ..!**



**వెల్దుర్తి: జూన్ 17 (పెన్ పవర్ న్యూస్)**

ఆరోగ్యాంధ్రే కూటమి ప్రభుత్వ లక్ష్యమని మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గం పరిధిలోని 33 మంది లబ్ధిదారులకు రూ. 24.37 లక్షల విలువ చేసే సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే జూలకంటి పంపిణీ చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. అనారోగ్యంతో ఉన్న నిరుపేదలను ఆదుకోవడంతో పాటు వైద్య ఖర్చులకు సీఎంఆర్ఎఫ్ నగదు అండగా నిలుస్తోందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చంద్రబాబు,ప్రత్తిపాటి చిత్రపటాలకు పాలాభిషేకం చేసిన మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, కౌన్సిలర్లు





**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జూన్ 17:**

చిలకలూరిపేట: ఇటీవల కూటమి ప్రభుత్వం అమలు చేసిన "తల్లికి వందనం" పథకం పేద కుటుంబాలకు ఎంతో సహాయంగా నిలిచిందని మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని ప్రశంసించారు. ఈ పథకం విజయవంతంగా అమలు అవుతున్న నేపథ్యంలో, మంగళవారం స్థానిక పురపాలక సంఘ కార్యాలయంలోని మైలవరపు గుండయ్య మున్సిపల్ కౌన్సిల్ సమావేశ మందిరంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, స్థానిక ఎమ్మెల్యే, మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు చిత్రపటాలకు షేక్ రఫాని, కౌన్సిలర్లు కలిసి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని మాట్లాడుతూ, "తల్లికి వందనం" పథకం ద్వారా ఇంకా ఎవరైనా లబ్ధిదారులు మిగిలి ఉన్నారా, రాని వాళ్ళు ఎవరైనా ఉంటే సచివాలయం సిబ్బంది ప్రతి ఒక్కరినీ క్షుణ్ణంగా పరిశీలించాలని కోరారు. ఈ పథకం ద్వారా ప్రతి నిరుపేద కుటుంబానికి ఆర్థికంగా చేయూత లభించిందని, ఇది ప్రజలకు ఒక గొప్ప వరమని ఆయన అభివర్ణించారు. ఈ కార్యక్రమం రాష్ట్రంలోని అనేక కుటుంబాలకు ఆసరాగా నిలుస్తుందని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మరియు ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావుల కృషి అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కౌన్సిలర్లు కూడా పథకం ప్రాముఖ్యతను వివరించి, కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం కట్టుబడి ఉందని పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు బేరింగ్ మౌలాలి, కనుమర్లపూడి తిరుమల, నసీమ బేగం, కునాలా ప్రమిల, రాయని హరిత తదితరులు పాల్గొన్నారు.

# ఫుడ్ ప్రాసెస్ యూనిట్‌ను పరిశీలించిన కలెక్టర్

- వేటపాలెం మండలం ప్రసాద్ నగరంలోని శ్రీ సాయి తేజ గ్రౌండ్ నట్స్ ప్రాసెసింగ్ యూనిట్‌ను, కొత్తపేట బాల ఆగ్రో అండ్ ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ ను పరిశీలించిన జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి
- ప్రాసెసింగ్ యూనిట్ల నిర్వహణ పై లబ్ధిదారుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్న కలెక్టర్ వెంకట మురళి.





**వేటపాలెం ,పెన్ పవర్,జూన్ 17**

ప్రధానమంత్రి సూక్ష్మ ఆహార శుద్ధి జీవనోపాధి(పీఎంఎఫ్ఎంఈ) పథకాన్ని అందిపుచ్చుకుని వ్యాపారవేత్తలుగా ఎదగాలని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి తెలిపారు. మంగళవారం, వేటపాలెం మండలంలో ప్రధానమంత్రి సూక్ష్మ ఆహార శుద్ధి జీవనోపాధి లబ్ధిదారుల యొక్క యూనిట్లను జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి పరిశీలించారు. ఈ సందర్భంగా తొలుత ప్రసాద్ నగర్ లోని శ్రీ సాయి తేజ వేరుశెనగ శుద్ధి యూనిట్ ను ఆయన పరిశీలించారు. ఆ యూనిట్ వలన లాభనష్టాలు, వ్యాపార సరళి, ముడి సరుకు కొనుగోలు వివరాలను యూనిట్ యజమానిని అడిగి తెలుసుకున్నారు. తదుపరి కొత్తపేట బాల ఆగ్రో అండ్ ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ శ్రీ సాయి తేజ వేరుశనగ ప్రాసెసింగ్ యూనిట్ స్థాపనకు పి ఎం ఎఫ్ ఎం ఈ పథకము ద్వారా 10 లక్షలు రుణం పొందారని ఆయన తెలిపారు. ఇందులో 35 శాతం సబ్సిడీ కింద వస్తుందన్నారు. ఈ యూనిట్ స్థాపన వలన అక్కడ స్థానికంగా 10 మందికి ఉపాధి కల్పన జరిగిందని ఆయన తెలిపారు. ఆ యూనిట్ యజమానికి వ్యాపారం వలన మంచి లాభాలు వస్తున్నాయని, సంతృప్తికరంగా ఉందని, యూనిట్ విజయవంతంగా కొనసాగుతుందని ఆయన తెలిపారు. బాల ఆగ్రో అండ్ ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లో అమ్మ చిల్లి పౌడర్ అనే బ్రాండ్ తో కారం పొడి ఉత్పత్తి జరుగుతుందని ఆయన తెలిపారు. ప్రస్తుతానికి



ఈ యూనిట్లో విద్యుత్ సమస్యల వలన ఉత్పత్తి జరగటం లేదని, ఈ సమస్యలను త్వరలో పరిష్కరించి యూనిట్ పనిచేసే విధంగా చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ యూనిట్ యాజమాన్యానికి భరోసా ఇచ్చారు. పిఎంఎఫ్ఎంఈ పథకం ద్వారా రుణం పొందిన వారికి 35 శాతం సబ్సిడీ వస్తుందని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. ఈ పథకము ద్వారా స్థానికంగా వ్యవసాయ ఉత్పత్తులను కొనుగోలు చేస్తూ, వాటిని శుద్ధిచేసి ఉపయోగకరమైన ఉత్పత్తులుగా తయారు చేసి వ్యాపారం చేసే ఒక ప్రక్రియ అని ఆయన తెలిపారు. ఈ వ్యాపారం ద్వారా రైతులకు, వ్యాపారులకు లాభం చేకూరుతుందని, ఉపాధి కలుగుతుందని, ఇది ఒక మంచి కార్యక్రమం అని ఆయన తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి సూచనల మేరకు ఈ పథకమును మరింత విస్తృతంగా చేయాలనే ఉద్దేశంతో, ఒక అవగాహన కోసం యూనిట్ల పరిశీలన చేయడమైనదని ఆయన తెలిపారు. క్షేత్రస్థాయిలో యూనిట్ల పరిశీలన చేసి వ్యాపారులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకొని, రాబోవు సమీక్షలో ఆ సమస్యలపై చర్చించి ఈ ప్రధానమంత్రి సూక్ష్మ ఆహార శుద్ధి జీవనోపాధి పథకమును మరింత వేగంగా ముందుకు తీసుకువెళ్తామని జిల్లా కలెక్టర్ అన్నారు. పిఎంఎఫ్ఎంఈ పథకము ద్వారా ఆహార శుద్ధి వ్యాపారానికి ఆధునిక సాంకేతికత జోడించి, వ్యాపారాన్ని కొత్త పుంతలు తొక్కించాలని, వ్యాపారంలో అన్ని విధాల తోడ్పడి సంఘటిత రంగాలలో పెద్ద వ్యాపారస్తులుగా తయారు చేయాలనే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి తెలిపారు. ఆహార శుద్ధి వ్యాపార రంగంపై ఆసక్తి ఉన్న వారు పిఎంఎఫ్ఎంఈఏపి.ఓఆర్జి అనే వెబ్ సైట్ గాని లేదా సంబంధిత జిల్లా రిసోర్స్ పర్సన్ ఎం.శ్రావణి ఫోన్ నెంబర్ 9381155919 ద్వారా సంప్రదించి మరిన్ని వివరాలు తెలుసుకోవచ్చని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన శాఖ అధికారి ఖలీం, పిడి డిఆర్డిఏ శ్రీనివాసరావు, చీరాల జిల్లా రెవెన్యూ అధికారి చంద్రశేఖర్, చీరాల తహసిల్దార్ గోపికృష్ణ, మరియు తదితరులు పాల్గొన్నారు.

## అబ్దుల్ అలీ కు నియామక పత్రం అందజేస్తున్న ఆజాద్ ముస్లిం కమిటీ రాష్ట్ర అధ్యక్షులు నాగుల్ మీరా



**విజయవాడ రూరల్, పెన్ పవర్, జూన్ 17**

విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం కండ్రిక మెయిన్ రోడ్ లో గల ఆజాద్ ముస్లిం కమిటీ కార్యాలయంలో పామర్రు పమిడిముక్కల మండలం మేడూరు గ్రామానికి చెందిన అబ్దుల్ అలీ భాయ్ తో మాట్లాడి కమిటీ చేస్తున్న సేవా కార్యక్రమాలను వివరించడం జరిగింది. నేను కూడా మీరు చేస్తున్న సేవా కార్యక్రమాల్లో భాగస్వామ్యం అవుతానని అన్నారు అనంతరం ఆజాద్ ముస్లిం కమిటీ పామర్రు నియోజకవర్గ ఇన్చార్జ్ గా అబ్దుల్ అలీ భాయ్ ను నియమిస్తూ నియామక పత్రం అందజేసిన ఆజాద్ ముస్లిం కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు షేక్ నాగుల్ మీరా ఈ సందర్భంగా అజాద్ ముస్లిం కమిటీ రాష్ట్ర అధ్యక్షులు షేక్ నాగుల్ మీరా మాట్లాడుతూ. కమిటీలో జాయిన్ అయినా ప్రతి ఒక్కరు తమ కుటుంబ సభ్యులను బాగా చూసుకుంటూ తరువాత సాటి పేద ముస్లిం కుటుంబాలకు అండగా ఉండేందుకు ఈ కమిటీ చేసే కార్యక్రమాల్లో మీరందరూ భాగస్వాములు అవ్వాలని అందర్నీ భాగస్వామ్యం చేస్తూ పేద ముస్లింలకు అండగా ఆజాద్ ముస్లిం కమిటీ ఉండాలని వారు చెబుతున్నటువంటి సమస్యలను తెలుసుకొని నా దృష్టికి తీసుకురావాలని వ చ్చిన తర్వాత కమిటీతో సమావేశమై అందరితో మాట్లాడిన అనంతరం ఒక్కొక్క నియోజకవర్గంలో సేవా కార్యక్రమంలో భాగంగా నిర్ణయం తీసుకొని ఆయా నియోజకవర్గాల్లో చేసే దానికి నిర్ణయం తీసుకుంటామని వారి కుటుంబానికి అండగా ఉంటామని సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆజాద్ ముస్లిం కమిటీ నగర అధ్యక్షులు సిలార్ బేగ్, 64వ డివిజన్ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ ఆరిఫ్ తదితర కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## పెసర్లంకలో విద్యార్థులకు కిట్స్ పంపిణీ

**భట్టిప్రోలు,పెన్ పవర్ జూన్ 17:**

మండలం లోని పెసర్లం క గ్రామం నందలి శ్రీ దేవభక్తుని కోటయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు విద్యార్థులకు ప్రభుత్వము ద్వారా పంపిణీ జరిగిన టెస్టుబుక్స్,నోటుబుక్స్, కిట్స్ పంపిణీ చెశారు. ఈ కార్యక్రమం లో మండల పరిషత్ అధ్యక్షురాలు దావూరి వెంకట లలిత మల్లేశ్వరరావు, జడ్పీటీసీ సభ్యులు ఉదయభాస్కరిబాలాజీ,పాఠశాల ప్రధానోపాధ్యాయులు వింజమూరి పూర్ణ చంద్ర శేఖర్,ఉపాధ్యాయనీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## మంత్రి నారా లోకేష్ పై చేసిన ఆరోపణలు నిరూపించకపోతే వైసీపీ పార్టీ మూసివేయాలి.. ఎమ్మెల్యే గళ్ళా మాధవి..

**పెన్ పవర్, గుంటూరు, జూన్.17:**



ఎన్డీయే కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా తల్లికి వందనంను అమలు చేస్తే అది చూసి తట్టుకోలేని జగన్ రెడ్డి కో నారా లోకేష్ మీద విషం చిమ్ముతుందని, దీనిని తాము ఏ మాత్రం సహించమని, చేసిన అసత్య ఆరోపణలు నిరాధారం అని ప్రజలకు క్షమాపణలు చెప్పాలని, నిరూపించపోతే వైసీపీ పార్టీ మూసివేయాలని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి డిమాండ్ చేసారు. మంగళవారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే గళ్ళా మాధవి విలేకరుల సమావేశం ఏర్పాటు చేసారు. ఈ సందర్భముగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ... ఎన్నికలకు ముందు తల్లికి వందనం ఇచ్చిన హామీ ప్రకారం ఎంతమంది ఉంటె అంతమందికి "తల్లికి వందనం" డబ్బులు జమచేశాము.సంక్షేమం జరుగుతుంటే వైసీపీ నిరాధార ఆరోపణలు చేస్తూ నారా లోకేష్ మీద విషమ చిమ్ముతుంది. వైసీపీ పాలనలో రూ.13 వేలు ఇచ్చారు. అంటే రూ.2 వేలు జగన్ జేబుల్లోకి పోయాయా? తాడేపల్లి ప్యాలెస్ కు చేరాయా? అని ఎమ్మెల్యే గళ్ళా మాధవి ప్రశ్నించారు. వైసీపీ చేసిన విమర్శలను చూసి ప్రజలు వైసీపీ అసహ్యించుకుంటున్నారు. ఇది వైసీపీలాగా అబద్దపు హామీలతో గెలిచి, మోసం చేసిన వైసిపి ప్రభుత్వం కాదు, ప్రజా మద్దతుతో గెలిచిన ప్రభుత్వమన్న విషయం జగన్ రెడ్డి %ఇ% కో గుర్తించుకోవాలి. తమ మనుగడ కోసం నిరాధార ఆరోపణలు చేస్తాము అంటే కుదరదని హెచ్చరించారు. జగన్ పాలనలో 42 లక్షల మందికి మాత్రమే ఇస్తే కూటమి ప్రభుత్వం 67.27 లక్షల మంది విద్యార్థులకు తల్లికి వందనం ఇస్తుందని, కుటుంబంలో ఒక్కరికే అనే షరతు పెట్టి పేద, మధ్య తరగతి విద్యార్థులను, వారి తల్లిదండ్రులను జగన్ మోహన్ రెడ్డి మానసికంగా వేధింపులకు గురి చేసారని 2019 ఎన్నికల ప్రచారంలో "మీ ఇంట్లో ఇద్దరు పిల్లల్ని బడికి పంపండి ఒక్కొక్కరికి రూ.15వేల చొప్పున ఇస్తాము" అంటూ మీ సతీమణి, సాక్షి పత్రిక యజమాని, భారతి రెడ్డి ప్రచారం చేయలేదా? అని ఎమ్మెల్యే విమర్శించారు. జగన్ హయాంలో ప్రతియేటా వివిధ కారణాలతో లబ్ధిదారులను తగ్గించుకుంటూ పోయారని 2021లో 44.48 లక్షల మంది లబ్ధిదారులు ఉంటే 2023కి ఆ సంఖ్య 42.61 లక్షలకు పడిపోయిందన్నారు. నేడు కూటమి ప్రభుత్వం 67.27 లక్షల మంది లబ్ధిదారులకు తల్లికి వందనం పథకం అమలు చేస్తున్నామని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు.

## జగన్ అత్యాశ, అహంకారమే వైసీపీ కార్యకర్తల ప్రాణాల మీదకు తెచ్చింది : ప్రత్తిపాటి

*వైనాట్ 175 అంటూ మేకపోతు గాంభీర్యం ప్రదర్శించిన జగన్, అమాయకుల్లో ఆశలు రేపి, వారి చావులకు కారకుడయ్యాడు : ప్రత్తిపాటి.*

*నాగమల్లేశ్వరరావుని టీడీపీ వేధించడం, జగన్..వైసీపీ బూటకపు ప్రచారం మాత్రమే.*

**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జూన్ 17:**



చిలకలూరిపేట: తాను సాగించిన విధ్వంస, వినాశకర పాలనపై ప్రజలు ఆగ్రహంతో ఉన్నారని తెలిసీ, వాస్తవాలు దాచి సొంత కార్యకర్తలు.. అభిమానుల చావులకు పరోక్షంగా జగనే కారకుడయ్యాడు. వైనాట్ 175 అంటూ మేకపోతు గాంభీర్యం ప్రదర్శించి, వారిలో లేనిపోని ఆశలు రేకెత్తించాడు. కచ్చితంగా గెలుపు మనదే అంటూ వారిని ఆశపల్లకీలో ఊరేగించి, బెట్టింగ్ లు, పందేలకు పాల్పడేట్టు ఉసిగొలిపాడు. ప్రజాస్వామ్యంలో పరామర్శలకు ఒక విలువ ఉంది. కానీ జగన్ కుట్ర రాజకీయాలే లక్ష్యంగా శవాలతో రాజకీయం చేస్తున్నాడు. అసెంబ్లీకి వచ్చి ప్రజాసమస్యలపై గొంతెత్తి... పాలకపక్షానికి నిర్మాణాత్మక సూచనలు సలహాలు ఇవ్వడం జగన్ కు చేతగాదు. కానీ ప్యాలెస్ లలో ఉంటూ...వారాంతాల్లో రాష్ట్రంలో రాక్షస రాజకీయం చేయడానికి మాత్రం వెంపర్లాడుతుంటాడు. సత్తెనపల్లి మండలం రెంటపాళ్లలో మరణించిన వైసీపీ కార్యకర్త నాగమల్లేశ్వరరావు పలుకేసుల్లో నిందితుడు. అలాంటి 33 మందిని గత ఎన్నికల వేళ పోలీసులు ముందస్తు జాగ్రత్తచర్యల్లో భాగంగా అదుపులోకి తీసుకున్నారు. ఎలక్షన్ కమిషన్ ఆదేశాల ప్రకారం పోలీసులు శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకుంటే, దానికి తెలుగుదేశానికి ఏం సంబంధం? అప్పుడు అధికారంలో ఉన్న జగన్... అంబటి రాంబాబు నాగమల్లేశ్వరరావుసహా ఇతరుల్ని ఎందుకు విడిపించలేదు? నాగమల్లేశ్వరావుని టీడీపీ వేధించింది అనడం జగన్.. వైసీపీ బూటకపు ప్రచారం మాత్రమే. తెనాలిలో గంజాయి బ్యాచ్ ను పరామర్శించడం.. పొదిలిలో రౌడీమూకలతో మహిళలపై దాడులు చేయించడం.. ఇప్పుడు నాగమల్లేశ్వరరావు విగ్రహావిష్కరణ పేరుతో ప్రశాంతమైన సత్తెనపల్లిలో అందోళనలు రేపే ప్రయత్నం.. ఇవన్నీ జగన్ కుట్ర రాజకీయాల్లో భాగమే. అంతర్జాతీయ యోగా దినోత్సవం విజయవంతమైతే చంద్రబాబుకు, కూటమిప్రభుత్వానికి మంచిపేరు వచ్చి, జాతీయ స్థాయిలో రాష్ట్రప్రతిష్ఠ పెరుగుతుందన్న ఈర్ష్యతోనే జగన్ సత్తెనపల్లి కేంద్రంగా శవ రాజకీయాలకు సిద్ధమయ్యాడు. అని మాజీమంత్రి ప్రత్తిపాటి ఒక ప్రకటనలో తెలిపారు.

## స్వగ్రామాలకు చేరుకున్న మత్స్యకారుల భౌతిక కాయాలు

నివాళులు అర్పించిన మండలి వెంకట్రామ్.

మృతుల కుటుంబాలకు వెంకట్రామ్ పరామర్శ.




**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, మచిలీపట్నం జూన్,18**

కోనసీమ జిల్లా అంతర్వేదిలో పడవ బోల్తా పడిన ఘటనలో ప్రాణాలు కోల్పోయిన మత్స్యకారుల భౌతికకాయాలు స్వగ్రామాలకు చేరుకున్నాయి. నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ మంగళవారం ఉదయం నాగాయలంక మండలం గుల్లలమోదలో నాగిడి రాము (25) భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. ఇదే ప్రమాదంలో గాయపడిన రాము తండ్రి నాగిడి వెంకటేశ్వరరావును పరామర్శించారు. అనంతరం సంగమేశ్వరం గ్రామంలో తమ్ము పోతురాజు (65) భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. మృతుల కుటుంబాలకు భరోసా కల్పించారు. పడవ బోల్తా ఘటనలో మృతులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తుందన్నారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వ సహాయం సాధ్యమైనంత వేగంగా అందించేందుకు ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ కృషి చేస్తున్నారని వెంకట్రామ్ తెలిపారు. ఆయన వెంట కూటమి నాయకులు ఉన్నారు.

## కూటమి ప్రభుత్వంలో అనేక సమస్యలు రోడ్లు మెరుగుపడ్డాయి..

*టిడిపి, జిల్లా బీసీ సెల్ అధికార ప్రతినిధి రాచకొండ లక్ష్మయ్య..*



**పెన్ పవర్, గుంటూరు, జూన్.17**

ఈ రాష్ట్రాన్ని మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రావణకాష్టంలా, అప్పుల కుప్పలా మార్చింది, ఈ కూటమి ప్రభుత్వంలో అనేక సమస్యలు రోడ్లు మెరుగుపడ్డాయి కానీ గత ప్రభుత్వంలోగంటకు 3-4 అత్యాచార ఘటనలు మహిళలపై జరుగుతున్నాయి. 90% హామీలు నెరవేర్చడా ? మేనిఫెస్టో దగ్గర పెట్టుకుని ఒక్కొక్క లైన్ చదువుకోండి. ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి మీ వైసిపి పాలనలో ఆడపిల్లలు పుట్టడమే పాపం అన్నట్టుగా ఉంది. తొలి ఏడాదిలోనే 90% హామీలు అమలు పరిచిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ది గత ప్రభుత్వంలో ఏడాది గడిచినా 9% హామీలు కూడా నెరవేర్చని స్థితిలోగత వైసిపి ప్రభుత్వం ఉంది.ఈ ప్రభుత్వం అమలు పరిచిన పథకాలపై ప్రజల్లో అవగాహన పెంచేందుకే వచ్చే నెల ఒకటో తారీకు నుంచి ప్రజలకు అవగాహన కల్పించే విధంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అమలుపరిచిన పథకాలు అమలుపరిచే కాబోయే పథకాల గురించి వివరించడానికి నేను సైతం అనే విధంగా తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అందరము డోర్ టు డోర్ వెళ్లి కట్ట ప్రభుత్వం ఏం చేసిందని మన ప్రభుత్వం వచ్చి సంవత్సరంలో ఎన్ని పనులు ఎంత అభివృద్ధి చేసిందని విధానాన్ని ప్రజలకు వివరంగా చెప్పటానికి సిద్ధంగా ఉన్నామని జిల్లా బీసీ సెల్ అధికార ప్రతినిధి లక్ష్మయ్య అన్నారు.

## అద్దేపల్లిలో పొలం పిలుస్తోంది

**భట్టిప్రోలు,పెన్ పవర్, జూన్ 17:**

వ్యవసాయాన్ని లాభసాటి గా మార్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్న దని భట్టిప్రోలుమండల వ్యవసాయ అధికారి బి. బ్రహ్మానదంఅన్నారు. భట్టిప్రోలు మండలం అ ద్దేపల్లి గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించడం. జరిగింది.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి బ్రహ్మారెడ్డి మాట్లాడు తూ పచ్చిరొట్ట పైరులు పొలం లో వేయడం. వలన భూసారం పెరుగుతుందని, భూమిలో నత్రజని లభ్యతని పెంచుతుందన్నారు. అలాగే పచ్చిరొట్ట పైరు వేయడం వలన రసాయన ఎరువులు వాడకం తగ్గుతుందని భూమిలో లభ్యమయ్యే పోషకాలను పంటకు సులువుగా అందేలా చేస్తాదని తెలియజేశా రు.కవులు రైతులు తప్పని సరిగా కవులు కార్డులు తీసుకొ వలసినదిగా తేలియజేశారు.ఈ కార్యక్రమంలోవ్యవసాయ విస్తరణ అధికారులు కారంకి లక్ష్మి ప్రసన్న,టి అఖిల, వి ఏ ఏ.యస్ రజని, అద్దేపల్లి గ్రామ రైతులు యడ్ల జయశీలరావు, సువ్వా బాబూరావు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



# ఆక్యుపంక్చర్ వైద్యం వైపు పెరుగుతున్న ప్రజల ఆసక్తి

**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జూన్ 17:**
చిలకలూరిపేట: స్థానిక పెన్షనర్స్ అసోసియేషన్ హాల్‌లో మంగళవారం సాయంత్రం లైఫ్ ఆక్యుపంక్చర్ సెంటర్ ఆధ్వర్యంలో ఆక్యుపంక్చర్ వైద్యంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆక్యుపంక్చర్ థెరపిస్ట్ షేక్ సాదిక్ మాట్లాడుతూ, దీర్ఘకాలిక వ్యాధులైన బీపీ, షుగర్, రకరకాల నొప్పులు, హార్మోన్ల అసమతుల్యత, చర్మ వ్యాధుల నివారణకు ప్రజలు ప్రత్యామ్నాయ వైద్యమైన ఆక్యుపంక్చర్ వైపు మొగ్గు చూపుతున్నారని తెలిపారు. నేటి కంప్యూటర్ యుగంలో యువత శారీరక, మానసిక ఒత్తిళ్లను ఎదుర్కొంటున్నారని, ముఖ్యంగా వెన్ను నొప్పి, జుట్టు రాలడం, మానసిక ఆందోళనలతో బాధపడుతున్నారని ఆయన పేర్కొన్నారు. అలాగే, వృద్ధులు బీపీ, షుగర్, థైరాయిడ్, పక్షవాతం, వేరికోస్ వెయిన్స్ వంటి దీర్ఘకాలిక వ్యాధులతో ఇబ్బంది పడుతున్నారని, ఈ వ్యాధులన్నింటికీ ఆక్యుపంక్చర్ వైద్యంలో సహజసిద్ధంగా నివారణ




సాధ్యమని షేక్ సాదిక్ వివరించారు. తదనంతరం అసోసియేషన్ సభ్యులకు ఉచిత ఆక్యుపంక్చర్ వైద్యం నిర్వహించారు. కార్యక్రమంలో



లంకా ఆది రెడ్డి, కె. మురళీధర్ రావు, జి. వెంకటప్ప, మరియు అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా మీకోసం

## జిల్లా ఎస్పీ శ్రీ ఆర్ .గంగాధరరావు.



**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, మచిలీపట్నం, జూన్, 18**
ప్రజా సమస్యలను చట్ట పరిధిలో పూర్తి విచారణ జరిపి నిర్ణీత సమయంలోపల పరిష్కారం అందించే లక్ష్యంగా "మీకోసం" కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ శ్రీ ఆర్. గంగాధరరావు, ఐపిఎస్., అన్నారు. ఈరోజు జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన మీకోసం కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుండి సామాన్య ప్రజలు రాగా వారందరి యొక్క సమస్యలను అర్జీ రూపంలో స్వీకరించి వారితో ముఖాముఖి మాట్లాడి వారి సమస్యకు పరిష్కారం అందిస్తామని హామీ ఇచ్చారు. వారి సమస్యను విని సంబంధిత పోలీసు అధికారులకు చట్టపరిధిలో పూర్తి విచారణ జరిపి త్వరితగతిన పరిష్కారం అందించాలని ఆదేశాలు జారీ చేశారు. ఎస్పీ ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ వి.వి నాయుడు ఫిర్యాదుల స్వీకరించారు. ఈరోజు మొత్తం 42 ఫిర్యాదులు అందాయి. ఈరోజు అందిన ఫిర్యాదులలో గుడివాడ నుండి పద్మా అనే వివాహిత వచ్చి తనకు వివాహం జరిగి నాలుగు సంవత్సరాలు అవుతుందని, ఇంతవరకు పిల్లలు లేరనే కారణంతో తన భర్త విడాకులు ఇవ్వాలని చూస్తున్నాడని, న్యాయం చేయమని ఫిర్యాదు. చల్లపల్లి నుండి వీరయ్య అనే వృద్ధుడు వచ్చి తన భార్య సంవత్సరం క్రితం మరణించిందని, తనకు ఇద్దరు కుమారులు ఉండగా ఆస్తిని పంచి వేయడం జరిగిందని, తన బాగోగులు చూసుకోమని కుమారులను అడుగుతుంటే ఆదరించకపోగా శారీరకదాడికి పాల్పడుతున్నారని న్యాయం చేయమని ఫిర్యాదు. గన్నవరం నుండి వనజ అనే యువతీ వచ్చి ఉద్యోగం పేరుతో తమ దగ్గర బంధువులు డబ్బులు తీసుకొని మోసం చేశారని న్యాయం చేయమని ఫిర్యాదు. నాగాయలంక నుండి శరత్ అనే వ్యక్తి వచ్చి వారి సరిహద్దుదారులు వారింటికి వెళ్లడానికి దారి ఇవ్వకపోగా అడిగినందుకు దూషణకు పాల్పడుతూ, శారీరక దాడి చేస్తున్నారని రక్షణ కల్పించి న్యాయం చేయమని ఫిర్యాదు.

# రైతుల ఆత్మహత్యలను ప్రభుత్వ హత్యలుగా భావిస్తున్నాం!

## మాజీ మంత్రి వర్యులు విడదల రజిని



**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జూన్ 17:**
చిలకలూరిపేట: పేట నియోజకవర్గంలోనీ నాదెండ్లకు చెందిన ఆదినారాయణ,తూబాడుకు చెందిన చిరుబోయిన గోపాలరావు పొలంలోనే పురుగులు మందు తాగి అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్న రైతులు ఆదినారాయణ,గోపాలరావుల భౌతికకాయానికి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ మంత్రి వర్యులు విడదల రజిని ఈ సందర్భంగా మాజీ మంత్రి విడదల రజిని మాట్లాడుతూ చిలకలూరిపేట నియోజకవర్గంలో ఒకే రోజు ఇద్దరు రైతులు ఆత్మహత్య చేసుకున్నారు,ప్రభుత్వం చేతకానితనం వల్లే రైతులు ఆత్మహత్య చేసుకుంటున్నారు,రైతులు పండించిన ఏ పంటకు కనీసం గిట్టుబాటు ధర ఈ ప్రభుత్వం కల్పించలేకపోయింది, రైతుల ఆత్మహత్యలను ప్రభుత్వ హత్యలుగా భావిస్తున్నాం..మా నాయకుడు జగన్మోహన్ రెడ్డి గుంటూరు మిర్చి యాడికి వెళ్లి మిర్చికు గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేశారు మరియు పొదిలి వెళ్లి గిట్టుబాటు ధర లేకపోవడంతో ఇబ్బంది పడుతున్న పొగాకు రైతుల బాధను చూశారు,ప్రభుత్వం అన్ని విధాల విఫలం అయిపోయింది,ప్రజా సమస్యలన్నిటిని గాలికి వదిలేసి కేవలం రెడ్బుక్ పైనే దృష్టి పెట్టింది ఈ ప్రభుత్వం..ఈ ఆత్మహత్య చేసుకున్న రైతుల కుటుంబాలకు ప్రభుత్వం ఏం సమాధానం చెబుతుంది...రాష్ట్రంలో రోజురోజుకీ మహిళలపై దాడులు అఘాయిత్యాలు పెరిగిపోతున్నాయి,సాక్షాత్తు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నియోజకవర్గంలో అప్పు తీర్చలేదని ఓ మహిళను చెట్టు కట్టేయడం దారుణం,మహిళల పైన లైంగిక దాడులు దాడులు హత్యలు పెరిగిపోయాయిచివరకు మహిళల డెడ్ బాడిలు కూడా కనిపించిన పరిస్థితి ఉందని ఆమె అన్నారు.

# పోలీస్ అవుట్ పోస్ట్ చుట్టూ ఉన్న ఫ్లెక్సీలను మరియు కార్నర్ పాయింట్స్ ఫ్లెక్సీలను తొలగించండి.. లోక్ సత్తా పార్టీ...



**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జూన్ 17:**
చిలకలూరిపేట: పట్టణంలో నరసరావుపేట సెంటర్, కళ్యాణి సెంటర్ లలో ఉన్న పోలీస్ అవుట్ పోస్ట్ చుట్టూ ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను మరియు జాతీయ రహదారి తో సహా వివిధ ప్రధాన కూడళ్ళల్లో, కార్నర్ పాయింట్ల లో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను తొలగించాలని లోక్ సత్తా పార్టీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్ మాదాసు భాను ప్రసాద్ కోరారు. పట్టణంలోని వైయస్సార్ కాలనీకి చెందిన ముక్కుపచ్చలారని 9 సంవత్సరాల చిన్నారి వెంకటశృతి రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోవడం విచారకరమని అన్నారు. చిన్నారి వెంకట శృతి తల్లిదండ్రుల గర్భశోకాన్ని ఎవరూ తీర్చలేరని అన్నారు. నిత్యం రోడ్డు ప్రమాదాల కారణంగా ఎక్కడో ఒక చోట ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదిలా ఉంటే రోడ్డు ప్రమాదాల కారణంగా అనేకమంది క్షతగాత్రులై జీవితాంతం అంగవైకల్యం అనుభవిస్తూ మంచానికే పరిమితమై నరకయాతన అనుభవిస్తున్నారని అన్నారు. ఇటీవల జరిగిన విమానం ప్రమాదంలో 270 మందికి పైగా చనిపోవడం, కొద్ది రోజులకే హెలికాప్టర్ ప్రమాదంలో ఏడుగురు చనిపోవడం, ముంబై లోకల్ ట్రైన్ లో నుండి రైలు పట్టాలపై పడి పోయి ఐదుగురు చనిపోవడం, ఆర్ సి బి జట్టు విజయోత్సవ వేడుకలలో క్రికెట్ అభిమానులు 11 మంది చనిపోవడం లాంటివన్నీ ఆవేదన కలిగించే అంశాలన్నీ అన్నారు. ఎన్ని కోట్ల రూపాయలు ఖర్చు చేసినా పోయిన ఏ ఒక్క ప్రాణాన్ని వెనక్కి తీసుకురావడం సాధ్యం కాదు అనేది వాస్తవమైనప్పుడు, నిర్లక్ష్యం కారణంగా, అజాగ్రత్త కారణంగా ఏ ఒక్క ప్రాణం పోకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉంది అని అన్నారు. ఇప్పటికైనా ప్రధాన రహదారుల కార్నర్ పాయింట్స్ లో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను, పోలీస్ అవుట్ పోస్ట్ చుట్టూ ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను తొలగించి ప్రమాదాలను అరికట్టాలని కోరారు.

# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

## పల్నాడు జిల్లా విజిలన్స్ కమిటి సభ్యులు పిల్లి యజ్ఞ నారాయణ -ఆన్లైన్ గేములు పెద్దస్కాం!

## గేమ్ లింకులతో జాయిన్ అయితే కమిషన్ కూడా ఇస్తామంటారు!

## మోసపూరిత మాటలను నమ్మి యువత జీవితాలను నాశనం చేసుకోవద్దు

## ఎవరైనా సైబర్ నేరాల బారిన పడితే వెంటనే 1930కి ఫోన్ చేసి సమాచారం ఇవ్వండి

**పెన్ పవర్, ఉమ్మడి గుంటూరు జిల్లా బ్యూరో, జూన్, 17**
సైబర్ నేరాలు పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పల్నాడు జిల్లా విజిలెన్స్ కమిటి సభ్యులు పిల్లి యజ్ఞ నారాయణ తెలియజేసారు.; సమాజంలో సైబర్ నేరాలు రోజురోజుకు అధికమవుతున్నాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఆన్ లైన్ గేమ్ లకు బానిసలు కావద్దని, రిఫరల్ లింకుల ద్వారా మరొకరిని జాయిన్ చేస్తే డబ్బులు వస్తున్నాయని, రిఫరల్ చేయడం వల్ల మరొకరు ఈ సైబర్ మోసగాళ్ల చేతుల్లో బలవుతున్నారని టెలిగ్రామ్, వాట్సాప్, ఫేసుబుక్, సోషల్ మీడియా గ్రూపులలో వచ్చే మోసపూరిత స్క్రీన్ షాట్స్ పెట్టి




మాయమాటలతో నమ్మించాలని చూస్తారని, ఇవి నమ్మి యువత వారి ఉజ్వల భవిష్యత్తును సర్వనాశనం చేసుకోవద్దని, ఆన్ లైన్ గేమ్స్ ద్వారా బానిసలుగా మారి వారి స్తోమతకు మించి కోట్ల రూపాయలతో బెట్టింగ్లు ఆడటం వలన వారి తల్లిదండ్రులు రోడ్డున పడిన సంఘటనలు ఎన్నో సమాజంలో జరిగాయని, ఇటీవల తెలంగాణ, రంగారెడ్డి జిల్లా, షాబాదులో డిగ్రీ విధ్యార్ధి తల్లిదండ్రులు వారి పొలం అమ్మగా వచ్చిన సొమ్ములో కొంత తన బ్యాంకు ఖాతాలో వేయగా, ఆన్ లైన్ గేమ్ ఆడుతూ పవర్ల ను పొందాలనే ఉద్దేశ్యంతో అందులో; 95 లక్షలు చెల్లించి మోసపోయాడు. కాబట్టి, యువత వీటి భారిన పడకుండా మంచి మార్గాలను ఎన్నుకొని ఉన్నత శిఖరాలకు చేరాలన్నారు. తల్లిదండ్రులు వారిపై ఎన్నో ఆశలు పెట్టుకుని ఉంటారని వాటిని ప్రతి ఒక్కరు సాధించే విధంగా కృషి చేయాలని, ఆన్ లైన్ గేమ్స్ రిఫరల్ లింక్ లలో జాయిన్ అవ్వకుండా సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడకుండా తల్లిదండ్రులు పిల్లలను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని, పిల్లల పట్ల పలు జాగ్రత్తలు తీసుకోవాలని, ఎవరైనా సైబర్ నేరాల బారిన పడితే బాధితులు వెంటనే 1930 కి ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని ప్రజలందరూ పై సూచనలు పాటించవలసిందిగా తెలియజేశారు.

# ప్రజాప్రతినిధులు, ప్రజానాయకులు రైతులను రక్షించాలి

## నల్లమడ రైతు సంఘం నాయకులు డాక్టర్ కొల్లా రాజమోహనరావు

**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జూన్ 17:**
చిలకలూరిపేట : నల్లబర్లీ పొగాకు రైతుల పరిస్థితి చాలా ఆందోళనకరంగా ఉంది. చిలకలూరిపేట దగ్గర నాదెండ్ల ప్రాంతంలో పొగాకు ధర లేదని, ఇక పొగాకును అమ్మ లేమని, అమ్మినా ఖర్చులు కూడా రావని పొగాకును పొలంలో చిమ్మేస్తున్నారు. పొగాకు పొలంలో చిమ్మితే కనీసం ఎరువు గానైనా పనికి వస్తుంది గదా అని రైతు అంటున్నాడు నల్లమడ రైతు సంఘం నాయకులు డాక్టర్ కొల్లా రాజమోహనరావు పేర్కొన్నారు.

**జరిగిన నష్టానికి బాధ్యత ఎవరిది ?**
వేసిన పంటలకు గిట్టుబాటు ధర కొనుగోళ్లు లేక ఇదే ప్రాంతంలోమరొక ఇద్దరు రైతులు తమ ప్రాణాలను తీసుకున్నారు. వారి చావుకి బాధ్యత ఎవరిది? రాష్ట్ర ప్రభుత్వం కంపెనీల చేత కొనిపిస్తానని బలంగా చెప్పింది. ముఖ్యమంత్రి ప్రత్యేక శ్రధ తీసుకుని కంపెనీలతో మాట్లాడుతున్నారన్నారు. వారు కొనకపోతే ప్రభుత్వమే కొంటుందని వ్యవసాయ శాఖ మంత్రి చెప్పారు. 12000- 6,000 రెండు గ్రేడ్ ల రేట్లు ప్రకటించారు. కొనుగోలు చేయబోతున్నామన్నారు. మూడు నెలల నుంచి వాయిదాలు వేస్తుంది. ఐదో తారీకు నుండి కొనుగోలు ప్రారంభమన్నారు. మరలా పదో తారీకు నుండి కొనుగోలు ప్రారంభమన్నారు . మరలా 17ను మంత్రి వచ్చి ప్రారంభిస్తారు అన్నారు. ఇట్లా వాయిదాలు వేయటం తప్పితే ఆచరణలో మార్కె ఫెడ్ మార్కెట్లోకి రాలేదు. పొగాకును మార్కెట్ యార్డుల్లో కొనుగోలు చేసే ఏర్పాటు చురుకుగా జరుగుతున్నాయని మంత్రి పర్చూరు వస్తున్నారని, వచ్చి కొనుగోలు మొదలుపెడతారని పత్రిక ప్రకటనలు అయితే ఇచ్చారు . కానీ సాంకేతిక కారణాలు చెప్పి నేడు కూడా పొగాకు కొనుగోలు మొదలుపెట్టల్లేదు. రైతులు అష్ట కష్టాలు పడి అప్పులు చేసి పొగాకు పండిస్తే ఆ పొగాకును కొనుగోలు చేయాల్సిన కంపెనీలు నాణ్యమైన పొగాకు మాత్రమే తీసుకురమ్మని పొగాకు తిప్పి పంపుతున్నారు.



ప్రభుత్వం కూడా ముందుకు రావడం లేదు. పొగాకు కంపెనీల చేత పొగాకు ఎట్టి పరిస్థితుల్లోనూ కొనిపిస్తామని ప్రజలకు ధైర్యం చెప్పిన ప్రభుత్వం కంపెనీలను ఏమీ చేయలేకపోతోంది. ప్రజలను నమ్మబలికిన ప్రభుత్వం కంపెనీలపై ఒత్తిడి తీసుకొచ్చి రైతులకు న్యాయమైన ధరతో కొనుగోలు చేసేందుకు చర్యలు చేపట్టనప్పుడు, ప్రభుత్వం రంగంలోకి దిగాలి. గిట్టుబాటు ధర కల్పించి రైతులకు ధైర్యం కల్పించాలి. రైతులకు అన్యాయం జరగకుండా చూడాలి. రైతులు, ప్రజలు, ప్రజాప్రతినిధులు, ప్రజానాయకులు అందరూ కలిసి రైతులను రక్షించాలనీ నల్లమడ రైతు సంఘం నాయకులు డాక్టర్ కొల్లా రాజమోహనరావు ప్రభుత్వానికి లేఖ ద్వారా విజ్ఞప్తి చేశారు.

# యార్డు డైరెక్టర్ జమీలను సత్కరించిన టి డి పి శ్రేణులు.



**భట్టిప్రోలు,పెన్ పవర్, జూన్ 17**
వేమూరు వ్యవసాయ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ గా ప్రమాణ స్వీకారంచేసిన షేక్జమీలను భట్టిప్రోలు గ్రామ టి డి పి అధ్యక్షులు కుక్కల వెంకటేశ్వరావుఅధ్యర్యమ్ లో మంగళవారం సత్కరించారు.ఈ సందర్భంగా వారినీ పెసర్లంక లో వారి స్వగృహంలో కలిసి శుభాకాంక్షలు తెలిపి అభినందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పెదలంక పార్టీ సీనియర్ నాయకులు,యూనిట్ ఇన్చార్జి వేములపల్లి శివ కుమార్,బూత్ ఇంచార్జ్ సురేంద్ర ,భట్టిప్రోలు గ్రామ పార్టీ మహిళా అధ్యక్షురాలు నల్లమల్లి పద్మజ దంపతులు, తదితరులు పాల్గొని అభినందనలు తెలియజేసారు.

# పుర ప్రజల సమస్యలను పరిష్కరించడమే తన లక్ష్యమని మాచర్ల మున్సిపల్ చైర్మన్ షేక్ మదార్ సాహెబ్



**మాచర్ల జూన్ 17 (పెన్ పవర్)**
మాచర్ల నెహ్రు నగర్ లోని వారం రోజులుగా మంచినీటి సమస్యతో ఇబ్బంది పడుతున్నామంటూ వచ్చిన ఫిర్యాదు పై ఆయన వెంటనే స్పందించారు మంగళవారం ఒకటో వార్డులోని కౌన్సిలర్ గట్ల అరుణకుమారి ఆధ్వర్యంలో మరమతులకు గురైన మోటారు ను తక్షణమే రిపేర్ చేయించి సమస్యను పరిష్కరించారు. చైర్మన్ మాట్లాడుతూ పట్టణంలోని అన్ని వార్డులలో పర్యవేక్షించి సమస్యలను వెంటనే పరిష్కరిస్తున్నట్టు ఆయన పేర్కొన్నారు. ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డి ఆధ్వర్యంలో మాచర్ల మరింత అభివృద్ధి చందనున్నట్టు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో షేక్ నాగూర్, కౌన్సిలర్ నాగుల్ మీర, దస్తగిరి, చందు, కోటిరెడ్డి. ఖలీలు పాల్గొన్నారు.

# మహిళా సమైఖ్య అన్ని గ్రూపులు ఆర్థిక ప్రణాళికలు పూర్తిచేయాలి : ఎంపీడివో వి. హేమలతాదేవి

**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జూన్ 17**
యడ్లపాడు: మండల పరిధిలోని అన్ని మండల మహిళా సమైఖ్య గ్రూపులు అన్నీ ఆర్థిక ప్రణాళికలు పూర్తిచేయాలని ఎంపీడీవో వి హేమలతాదేవి పేర్కొన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో మహిళా సమైఖ్య 2025వ సంవత్సరంలోని 6వ సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల సమైఖ్య అధ్యక్షురాలు అర్ నాగలక్ష్మి అధ్యక్షతన నిర్వహించారు. ఇందులో ముఖ్యముగా ఆర్థిక వార్షిక ప్రణాళికలో 1342 గ్రూపులకి గాను 846 గ్రూపులు పూర్తిచేయగా మిగిలిన 387 గ్రూపులను వారంరోజులలోపు పూర్తి చేయవలెనని విఓఎలకు,సిసిలకు అదేశాలు జారీ చేయటం జరిగింది. ప్రతి ఇంటికి ప్రధాన మంత్రి సూర్య యోజన ఉపయోగించవలసిదనిగా అలాగే, ఎనెచ్,విఓ పుస్తకములు ఈనెల వరకు రాయడం మరియు 2025/26 సంవత్సరంకి అడిట్ నిర్వహణ కొరకు ఆన్ లైన్ మరియు అఫ్ లైన్ పుస్తకాలను వ్రాసుకొనవలెనని తెలియజేయటం జరిగింది. ప్రతి ఇంటికి కిచెన్ గార్డెన్ ఉండాలని, స్త్రీనిధి ఉన్నతి సిపిఎఫ్ రికొరీ నూరు శాతం ఉండాలని తెలిపారు.పిఎమ్ఐజిషి,పిఎమ్ పిఎమ్ఐ లోన్లు బ్యాంకుల ద్వారా త్వరితగతిన అందించాలనీ అదేశించటమైనది.కార్యక్రమంలో ఎ.ఎమ్ రవీంద్రకుమార్,మండల సమైఖ్య సభ్యులు,వివోఎలు, సిసిలు పాల్గొన్నారు.



## సీనియర్ పత్రికేయులు ఓలేటి నాగేశ్వరరావు అకాల మరణం మనోవేదనకు గురిచేసింది మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి

**కావలి పెన్ పవర్ జూన్ 17**



కావలి పట్టణంలో సీనియర్ పాత్రికేయులు ఆర్యవైశ్యులు బలమైన వ్యక్తిగా ఉంటూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారిదిగా ఉంటూ ఎన్నో సమస్య ఆత్మకమైన సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే దిశగా ఉన్న ఓలేటి నాగేశ్వరరావు ఆకస్మిక మరణం తనను దిగ్భ్రాంతికి గురిచేసిందని కావలి మాజీ శాసనసభ్యులు వైయస్సార్సీపి నియోజకవర్గ ఇన్చార్జి రామిరెడ్డి రెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి తెలిపారు. అనంతరం రామిరెడ్డి మాట్లాడుతూ, తను రాజకీయాల్లో ఉన్నంతకాలం ఎన్నో మంచి సూచనలు సలహాలు చేసే వారిని అలాగే నీతి, నిజాయితీకి మారుపేరుగా ఉండేవారని, ఎంతటి వారైనా సరే, జర్నలిస్టులకు సమస్య వస్తే నేనున్నాను అని ఆసరాగా నిలిచేవారని, ఆ సమస్యను ఎంత దూరం అయినా నిలబడి జర్నలిస్టుల లకు అండగా నిలబడే వారని తెలిపారు. అలాగే ఎన్నో సంచలనమైన వార్తలు అందించిన ఘనత కూడా వారిదేనని తెలిపారు. పాత్రికేయ రంగంలో సుదీర్ఘంగా పనిచేసిన వ్యక్తి ఓ లేటి నాగేశ్వరరావు చనిపోవడం చాలా బాధాకరమని అలాగే వారి ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

పెన్ పవర్
నెల్లూరు | తిరుపతి | చిత్తూరు

## వేటపాలెం మండలంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం





**వేటపాలెం,పెన్ పవర్,జూన్ 17**

వేటపాలెం మండలం కొత్తపేట 3 , పాపాయపాలెం గ్రామాల్లో రైతు సేవా కేంద్రం పరిధిలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి చీరాల సబ్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు రత్న కుమారి పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమంలో అన్నదాత సుఖీభవ సంబంధించి పెండింగ్లో ఉన్న రైతుల యొక్క ఈ కేవైసీ పూర్తి చేయించుకోవాలని తెలిపారు. అదేవిధంగా పచ్చిరొట్ట ఎరువులుగా జీలుగ మరియు జనుము ప్రతి రైతు సేవా కేంద్రంలో అందుబాటులో ఉన్నాయని రైతులకు తెలియజేయడం జరిగింది. వీటిని భూమిలో వేయడం వలన భూసారం పెరిగి మంచి దిగుబడులు సాధించవచ్చు అని తెలియచేసారు. వేటపాలెం మండలం వ్యవసాయ అధికారి ఎం సరిత దోస పంటను పరిశీలించి ఆ పంటలో తీసుకోవలసిన తగు జాగ్రత్తలను మరియు కలుపు యాజమాన్యం గురించి రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ గోపికృష్ణ గ్రామ వ్యవసాయ సహాయకులు శివ నాగబాబు మరియు వినయ్ కుమార్ అదేవిధంగా రైతు సోదరులు పాల్గొనడం జరిగింది.

## ఖాదర్ బాషాకు ఘన నివాళులు అర్పించిన టీడీపీ నాయకులు



**కావలి పెన్ పవర్ – జూన్ 17**

తెలుగుదేశం పార్టీ కావలి పట్టణ నాయకులు, తెలుగుదేశం పార్టీ మైనారిటీ సెల్ రాష్ట్ర కార్యదర్శి షేక్ ఖాదర్ బాషా (ఇట్టు) సోమవారం రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి సూచనల మేరకు మంగళవారం కావలి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కావలి పట్టణ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఖాదర్ బాషా చిత్రపటం ఏర్పాటు చేసి నివాళులు అర్పించారు. ముస్లిం ల అభ్యున్నతికి, పార్టీ కి ఖాదర్ బాషా చేసిన సేవలను ఈ సందర్భంగా కొనియాడారు. ఒక గొప్ప నాయకుడిని తెలుగుదేశం పార్టీ కోల్పోవడం జరిగిందని తెలిపారు. వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాపం తెలియజేసారు. అనంతరం కావలి పట్టణంలోని ఇస్లాం పేటలోని ఖాదర్ బాషా ఇంటి వద్ద నుండి ప్రారంభమైన అంతిమ యాత్రలో పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు పాల్గొని కడసారి వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కావలి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, రాష్ట్ర కార్యదర్శి మలిశెట్టి వెంకటేశ్వర్లు, దావులూరి దేవకుమార్, శానం హరి, బొట్లగుంట శ్రీహరి నాయుడు, కావలి పట్టణ మహిళా అధ్యక్షురాలు అర్షియా బేగం, రఫి, కిరణ్, రహీం, మస్తాన్, నారాయణ, ఆత్మకూరు నాగలక్ష్మి, పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు, ముస్లిం నేతలు పాల్గొన్నారు.

## సీనియర్ పాత్రికేయులు ఓలేటి నాగేశ్వరరావుకి జర్నలిస్ట్ క్లబ్ ఘన నివాళి

**కావలి పెన్ పవర్ – జూన్ 17**





సీనియర్ పాత్రికేయులు, జర్నలిస్ట్ క్లబ్ వ్యవస్థాపకులలో ముఖ్యులు వార్త దినపత్రిక ఆర్సి ఇంచార్జ్ ఓలేటి నాగేశ్వరరావు అకాల మరణం పాత్రికేయ రంగానికి, జర్నలిస్టులకు తీరని లోటని పలువురు జర్నలిస్టులు పేర్కొన్నారు. రైల్వే రోడ్డు లోని జర్నలిస్ట్ క్లబ్ నందు నాగేశ్వరరావు చిత్రపటానికి జర్నలిస్ట్ క్లబ్ జర్నలిస్టులతో పాటు కావలి జర్నలిస్టులు అందరూ ఘన నివాళులు అర్పించారు. అనంతరం పాత్రికేయ రంగంలో గత 40 సంవత్సరాలుగా నాగేశ్వరరావు పాత్ర ఎనలేనిది అన్నారు. పాత్రికేయులకు ఎలాంటి ఇబ్బందులు వచ్చినా నేను ఉన్నానని ముందుకు వచ్చి ఒక పెద్దన్న పాత్ర పోషించారని తెలిపారు. అలానే జర్నలిస్ట్ క్లబ్ ఏర్పాటులో కీలక పాత్ర పోషించి గత ఆరు సంవత్సరాలుగా పార్టీలకు అతీతంగా, కులమతాలకు అతీతంగా ఎన్నో సంచలన వార్తలు అందించిన ఘనత కూడా ఆయనదే అని తెలిపారు. పాత్రికేయ రంగంలో జూనియర్స్ ను ఆహ్వానిస్తూ వాళ్లకు ఎన్నో చూచనలు సలహాలు ఇస్తూ వాళ్లకు మనోధైర్యంను నింపిన అక్షర యోధుడు ఓలేటి నాగేశ్వరరావు అని ముక్తకంఠంతో అభిప్రాయం వ్యక్తం చేశారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థిస్తూ ఆయన సేవలను కొనసాగిస్తామని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు నారాయణ, జయ ప్రతాప్ రెడ్డి, కోటేశ్వరరావు, గర్రె వెంకటేశ్వర్లు, కిషోర్, శ్రీనివాసులు, మరియు జర్నలిస్టులు పాల్గొన్నారు.

## వైయస్ జగన్ పర్యటనకు అనుమతి నిరాకరణ దురదృష్టకరం

### మాజీ మంత్రి విడుదల రజిని...



**పెన్ పవర్ నరసరావుపేట ప్రతినిధి జూన్ 17**

ప్రజా సమస్యలపై గొంతెత్తే ప్రతిపక్ష నేత పర్యటనను అడ్డుకోవడం అన్యాయమని మాజీ మంత్రి విడుదల రజిని అన్నారు.మంగళవారం వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు, ప్రతిపక్ష నాయకుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పల్నాడు జిల్లా సత్తెనపల్లి నియోజకవర్గంలోని రెంటపాళ్ల గ్రామంలో మృతిచెందిన మాజీ ఎమ్మెల్యే నాగమల్లేశ్వరరావు గారి కుటుంబాన్ని పరామర్శించేందుకు బుధవారం పర్యటన పర్మిషన్ నిమిత్తం మంగళవారం పల్నాడు జిల్లా ఎస్పీని వైఎస్ఆర్సిపి నాయకులు మాజీ మంత్రి విడదల రజిని, మాజీ ఎమ్మెల్యేలు కాసు మహేష్ రెడ్డి, గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, అలాగే సత్తెనపల్లి నియోజకవర్గ వైయస్ఆర్సీపీ ఇన్చార్జ్ గజ్జల సుధీర్ భార్గవ్ రెడ్డిలు కలిసిన అనంతరం మీడియాతో మాట్లాడుతూ ప్రతిపక్ష నేత పర్యటనకు అనుమతి ఇవ్వడంలో ఆలస్యం చేయడం, లేదా పరిమితుల పేరిట అడ్డంకులు ఏర్పరచడం సరికాదన్నారు పర్యటన కేవలం రాజకీయ ఉద్దేశంతో కాకుండా, ఒక బాధిత కుటుంబాన్ని పరామర్శించేందుకు నిర్వహించబడుతోందని ఇది మానవతా దృక్పథంతో కూడిన పర్యటనని భద్రతను కారణంగా చూపుతూ ప్రతిపక్ష నేత పర్యటనకు కేవలం 100 మందికే అనుమతినిస్తామని పేర్కొనడం హేతుబద్ధం కాదా వైయస్ జగన్ మోహనరెడ్డి ఎప్పుడూ చట్టాన్ని గౌరవించే నాయకుడని ఇప్పటికే మూడుసార్లు పోలీసులను కలిసి పర్యటనకు అనుమతి కోరామని బుధవారం జరగనున్న పర్యటనలో ఏ విధమైన భారీ ర్యాలీలు, కాన్వాయ్లు ఉండవని. తాడేపల్లి నుండి బయలుదేరిన జగన్ కాన్వాయ్ నేరుగా రెంటపాళ్ల గ్రామంలోని కుటుంబ సభ్యుల ఇంటి వరకు మాత్రమే వెళ్లుతుందని పోలీసుల అనుమతితోనైనా, లేకపోయినా ఈ పర్యటన కొనసాగుతుందన్నారు. ప్రజా నాయకుడిగా ఒక మాట ఇచ్చిన తర్వాత వైయస్ జగన్ వెనక్కి తగ్గే స్వభావం గల వ్యక్తి కారని ప్రజల కోసం, వారి బాధలో తోడుగా ఉండేందుకు ఆయన ఎల్లప్పుడూ ముందుంటారన్నారు ఈ పర్యటనను అడ్డుకోవాలనే ప్రయత్నాలు ప్రజాస్వామ్య పరంపరను తప్పుదోవ పట్టించేవిగా భావిస్తున్నామన్నారు. ప్రజలు, అభిమానులు, పార్టీ శ్రేణులు శాంతియుతంగా, నిబంధనల ప్రకారం కార్యక్రమంలో పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు.

## ప్లాస్టిక్ రహిత పర్యావరణం కవితకు బహుమతి పొందిన కాకర్ల రమణయ్య

**చంద్రశేఖరపురం, పెన్ పవర్ జూన్ 17**

ప్రపంచ పర్యావరణ పరిరక్షణ వారోత్సవాల సందర్భంగా యానం అగ్రి హార్టికల్చర్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో కాకర్ల రమణయ్య తృతీయ బహుమతి గెలుపొందారు కాకర్ల రమణయ్య రాసిన అంశం: ప్లాస్టిక్ రహిత పర్యావరణం, శీర్షిక ప్లాస్టిక్ భూతం బజారులో బయలుదేరిన నా చేతులలో.... గోమాత పచ్చి గాయానికి పూత మందు... గుడ్డ సంచి, స్టీల్ గిన్నెలు...! మా ఆవిడ నొసలు నవ్వుతాయి...! మా అమ్మాయి మాటలు వీపుకు గుచ్చుకుంటాయి...! వీధులలో వెటకారం వెంటనే నడుస్తుంది....! మోటు తనము ముఖచిత్రమై, ఎగతాళి మాటలు జడివానుల ముసురుకొంటాయి...! వినాశనానికి హేతువై ప్లాస్టిక్ సేసంచిని, ధరణి తల్లికి ఆహారముగా ఇవ్వనందుకు, మనసు మూల మూలలో ఆనంద హేళ...! ఆత్మసంతృప్తి ముందు అవమానం చిన్నబోయి సిగ్గుతో మొహంచాటేసింది...! చేతులు నిండా ప్లాస్టిక్ కవర్లు, జబ్బుల మూటను పడేసి పట్టినట్లు....! బండ్లకు వేలాడదీసిన సరుకుల సంచులు, రోగాల కాష్టాన్ని మోసుకుపోయినట్లు...! మానవ జీవితాల్లో మిళితమైన, ప్లాస్టిక్ భూతాన్ని చూస్తే, గుండె గది కన్నీళ్ళతో నిండుతుంది...! విపత్కారాలు విని వీధుల్లో విజృంభిస్తే..! ఆందోళనలు రోడ్డెక్కుతాయి..! ప్రభుత్వాలు విరుగుడు వండి తాత్కాలికంగా వడ్డిస్తాయి...! తెల్లవారితే ప్రజల ఆరోగ్యం, ప్లాస్టిక్ మయమై కాలుష్యపరమై... ఆస్పత్రుల చుట్టూ తిరుగుతూ, అందమైన కలలు కంటుంది...! ఆపై...! గుట్టలుగా పడిన శవాలపై సింహాసనాన్ని అధిష్టించి ఆత్మలను పరిపాలిస్తారు...! మానవ శకలాల కోసం గ్రహాంతరాలలో అన్వేషణ తప్పదు..! అనే కవితను రాశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇది నా స్వీయ రచనతో రాశానని కవిత పోటీలలో వివిధ ప్రాంతాల నుండి సుమారు 100 కవితలలో తృతీయ బహుమతి లభించిందన్నారు ఈ సందర్భంగా ఆయనను పలువులు అభినందించారు.

## వాహదారులు నిబంధనలు పాటించాలి



**గిద్దలూరు పెన్ పవర్ జూన్ 17**

గిద్దలూరు నుండి కంభం వయా తురిమెళ్ళ వెళ్ళే మార్గములో రవాణా శాఖ అధికారులు శ్రీ బి. భానుప్రకాష్ , గిద్దలూరు ఏపీఎస్ ఆర్టీసీ (పి టి డి) డిఎం బి. చంద్రశేఖర్ , సిబ్బంది మంగళవారం స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు.అందులో భాగంగా పర్మిట్ లేని వాహనాలు, లైసెన్స్ లేకుండా వాహనాలు నడుపుట,ద్విచక్ర వాహనాలపై ముగ్గురు ప్రయాణించుట,హెల్మెట్ లేకుండా వాహనాలు నడుపుట , రోడ్ ట్రాఫిక్ నిబంధనలు పాటించని వారికి అవగాహన కల్పించి , జరిమానాలు విధించారు. వాహన దారులు తప్పని సరిగా మోటరు వాహన నిబంధనలు పాటించాలని అధికారులు తెలియ చేసారు,అలా లేని యెడల వాహనాలు సీజ్ చేస్తామని హెచ్చరించారు వాహన దారులు నిబంధనలు ఖచ్చితంగా పాటించాలన్నారు.

## మీకోసం కార్యక్రమానికి ఐదు అర్జీలు

### కొమరోలు తాసిల్దార్ జి. భాగ్యలక్ష్మి వెల్లడి.



**కొమరోలు పెన్ పవర్ జూన్ 16**

కొమరోలు లోని తాసిల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన మీకోసం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఐదు అర్జీలు అన్యాయని తాసిల్దార్ జి. భాగ్యలక్ష్మి తెలిపారు. ప్రతి సోమవారం కొమరోలు తాసిల్దార్ కార్యాలయంలో మీకోసం ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహిస్తున్నారు. ఆ సందర్భంగా ప్రజలు రైతులు తాము ఎదుర్కొంటున్న సమస్యలను అర్జీల రూపంలో అందజేస్తున్నారు. వాటిని పరిశీలించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని తాసిల్దార్ తెలిపారు. కాగా ఈ నెల 16వ తేదీ సోమవారం నిర్వహించిన మీకోసం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఐదు అర్జీలు అందాయని ఆమె చెప్పారు. వాటిల్లో ఇంటి స్థలం మంజూరు చేయాలని కోరుతూ అల్లినగరం గ్రామానికి చెందిన ఒకరు అర్జీ అందజేశారని ఆమె తెలిపారు తమ పొలాలను ఆన్లైన్ చేయాలని కోరుతూ మరొకరు అర్జీ అందజేయగా ,రెడ్డి చర్ల గ్రామానికి చెందిన ముగ్గురు తమకు అసైన్మెంట్ భూములు మంజూరు చేయాలని కోరుతూ అర్జీలు అందజేశారని ఆమె తెలిపారు. ఆ కార్యక్రమానికి వివిధ శాఖ అధికారులు పాల్గొన్నారని, తాసిల్దార్ జి భాగ్యలక్ష్మి తెలిపారు.